ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -142 పేజీలు - 08 వెల - 04/- మంగళవారం 11 మార్చి 2025

# ప్రభుత్వ సేవల్లో వందశాతం నాణ్యత

## ప్రజలు సంతృప్తి చెందేలా కార్యక్రమాల అమలు
### -రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు పై చంద్రబాబు సమీక్ష



**అమరావతి,,మార్చి10ఆంధ్ర ప్రగతి :**
ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సేవల్లో 100 శాతం నాణ్యత కనిపించాలని, లబ్దిదారుల నుంచి పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తం కావాలని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రభుత్వ సేవల్లో నాణ్యత పెంచడం, ప్రజలు సంతృప్తి చెందేలా కార్యక్రమాలు అమలు చేయడంపై అన్ని స్థాయిల్లో దృష్టిపెట్టాలని సీఎం సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, కార్యక్రమాల నిర్వహణపై ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం సమీక్ష చేశారు. వివిధ పథకాల అమల్లో లబ్దిదారుల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా అధికారులతో అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో సమీక్షించారు. ప్రతివారం నాలుగు శాఖలపై సమీక్ష చేస్తున్న సీఎం చంద్రబాబు...ఈ వారం రెవెన్యూ సర్వీసులు, ఆసుపత్రుల్లో సేవలు, దేవాలయాలు, మునిసిపల్ శాఖలోని సేవల్లో వచ్చిన రిపోర్టులపై సమీక్ష చేశారు. పదేపదే ఫిర్యాదులు వస్తున్న విభాగాల్లో బాధ్యులను గుర్తించి మార్పు వచ్చేలా చూడాలని సీఎం ఆదేశించారు మిగతాది 2లో...

# తెలంగాణ కోసం ఎన్నిసార్లు అయినా ఢిల్లీకి వెళ్తా

**పార్లమెంట్‌లో బీఆర్ఎస్‌కు సున్నా రావటానికి కారణం నేనే**
**కేసీఆర్‌ను కుర్చీల్లోంచి దించించి నేనే**
**కేసీఆర్‌కు అసెంబ్లీకి వచ్చే ధైర్యం లేదు**
**కిషన్‌రెడ్డికి నిధులు తెచ్చే సత్తా లేదు**
**: చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి**



హైదరాబాద్,,మార్చి10ఆంధ్ర ప్రగతి ::
పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గుండుసున్నా రావటానికి తానే కారణమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై విమర్శలతో దాడి చేశారు. కేసీఆర్‌ను ఓడించి.. సీఎం కుర్చీలో నుంచి దింపింది తానే అన్నారు రేవంత్. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గుండు సున్నా వచ్చిందంటే కారణం తానేనని కేటీఆర్ గుర్తించాలని చెప్పారు. స్టేటస్ గురించి కేటీఆర్ మాట్లాడుతున్నారు.. అసలు కేటీఆర్ ఎవరు? ఎక్కడి నుంచి వచ్చారు? అని ప్రశ్నించారు. అధికారం పోయిందనే అక్కసుతో కేటీఆర్ మాట్లాడుతున్నారు. కేసీఆర్‌ది అసెంబ్లీకి వచ్చే స్థాయి కాదన్నారు. క్రిమినల్స్ ఎప్పుడూ కేసులకు భయపడరు. కేసులకు భయపడితే క్రైమ్ చేయరు. అందుకే కేటీఆర్ భయపడను అంటున్నారంటూ రేవంత్‌రెడ్డి విమర్శించారు. కేటీఆర్ గురించి మాట్లాడడం కూడా అనవసరం అంటూ ఎద్దేవా చేశారు.

# పిఠాపురం పవన్ కల్యాణ్ అడ్డా...




**వర్మ వ్యవహారం టీడీపీ అంతర్గత అంశం**
**: నాదెండ్ల మనోహర్**
**ఎమ్మెల్సీ టికెట్ల కేటాయింపులో వర్మకు నిరాశ**
**వర్మ చాలా సీనియర్ రాజకీయవేత్త అన్న నాదెండ్ల**
**గత ఎన్నికల్లో పవన్ కు ఎంతో సహకరించారని వెల్లడి**
**ఆయనంటే తమకు గౌరవం ఉందని స్పష్టీకరణ**

అమరావతి,మార్చి10ఆంధ్ర ప్రగతి :
పిఠాపురం టీడీపీ మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మకు ఎమ్మెల్సీ టికెట్ దక్కకపోవడం చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో, జనసేన పీఏసీ చైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. వర్మ గారు చాలా సీనియర్ రాజకీయవేత్త అని వెల్లడించారుమిగతాది 2లో...

# 13 సంస్థలకు భూముల రద్దు

**అమరావతిలో సంస్థలకు భూ కేటాయింపులపై మంత్రుల కమిటీ కీలక నిర్ణయాలు**
**అమరావతిలో గతంలో 131 సంస్థలకుద భూ కేటాయింపులు**
**అందులో 31 సంస్థలకు కేటాయించిన భూములు కొనసాగిస్తామన్న నారాయణ**

**అమరావతి,మార్చి10ఆంధ్ర ప్రగతి :**ఏపీ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ నేతృత్వంలో నేడు మంత్రుల కమిటీ సమావేశమైంది. దీనిపై మంత్రి నారాయణ స్పందిస్తూ... రాజధాని అమరావతిలో సంస్థలకు భూ కేటాయింపులపై నిర్ణయం తీసుకున్నామని చెప్పారు.
మిగతాది 2లో...





2లో

# ఏపీలో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సోము వీర్రాజు

**ఏపీలో ఖాళీ కానున్న ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలు**
**పొత్తు ప్రకారం... మూడు స్థానాల్లో టీడీపీ...**
**చెరొక స్థానంలో జనసేన, బీజేపీ**


# ఆడుదాం ఆంధ్రాలో నిధుల గోల్‌మాల్


**అసెంబ్లీలో వాడీవేడిగా చర్చ**
**పేద క్రీడాకారులతో ఆడుకున్న జగన్ ప్రభుత్వం**
**అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి**



అమరావతి,మార్చి10ఆంధ్ర ప్రగతి :
ఆడుదాం ఆంధ్రాలో నిధుల గోల్‌మాల్ జరిగిందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో సోమవారం ప్రశ్నోత్తరాల సమయంలో 'ఆడుదాం ఆంధ్ర'పై చర్చ జరిగింది. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమాధానం ఇచ్చారు. క్రీడాశాఖ మంత్రిగా చెబుతున్నా పేద క్రీడాకారుల భవిష్యత్తుతో వైసీపీ ప్రభుత్వం ఆడుకుందని విమర్శించారు. ఈ విషయంపై మాట్లాడాలంటే తనకే సిగ్గుగా ఉందని అన్నారు. 'ఆడుదాం ఆంధ్ర'లో భారీ స్థాయిలో అవినీతి జరిగిందని ఆరోపించారు. 45రోజుల్లోనే విజిలెన్స్ కమిటీకి, హౌస్ కమిటీకి ఆదేశాలు ఇచ్చామన్నారు. ఎవరైతే దోషులు ఉంటారో వారి పేర్లు బయట పెడుతామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హెచ్చరించారు. మిగతాది 2లో...

# ప్రణయ్ హత్య కేసులో తుది తీర్పు





**ఏ2గా ఉన్న సుభాష్ శర్మకు**
**మరణశిక్ష విధించిన నల్గొండ కోర్టు**
**అమృతను ప్రేమించి పెళ్లిచేసుకున్న ప్రణయ్**
**2018లో ప్రణయ్ ని హత్య చేయించిన అమృత తండ్రి మారుతిరావు**
**ఏ1గా ఉన్న మారుతిరావు 2020లో ఆత్మహత్య**

నల్గొండ మార్చి10ఆంధ్ర ప్రగతి :
అప్పట్లో సంచలనం సృష్టించిన ప్రణయ్ హత్య కేసులో నల్గొండ ఎస్సీ, ఎస్టీ రెండో అడిషనల్ సెషన్స్ కోర్టు నేడు తుది తీర్పు వెలువరించింది. ఈ కేసులో ఏ2గా ఉన్న సుభాష్ శర్మ కు న్యాయస్థానం తాజాగా మరణశిక్ష విధించింది. సుభాష్ శర్మ బీహార్ కు చెందిన నేరస్తుడు. ఈ కేసులో మిగిలిన ముద్దాయిలకు జీవితఖైదు విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. కాగా, తీర్పు సమయంలో శిక్ష తగ్గించాలని ముద్దాయిలు న్యాయమూర్తిని వేడుకున్నారు. తాము పిల్లలు గలవాళ్లమని,మిగతాది 2లో...

# విశాఖలోని హయగ్రీవ సంస్థకు కేటాయించిన భూములు రద్దు

**హయగ్రీవ సంస్థకు భూకేటాయింపులపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం**
**12.41 ఎకరాల భూములను రద్దు చేస్తూ ఉత్తర్వులు**
**వెంటనే భూములను స్వాధీనం చేసుకోవాలని కలెక్టర్‌కు ఉత్తర్వులు**



2లో

# ఎమ్మెల్సీలకు నామినేషన్లు

**టిడిపి నుంచి ముగ్గురు నామినేషన్ దాఖలు**
**బిజెపి నుంచి సోము వీర్రాజు నామినేషన్**
**హాజరైన మంత్రులు లోకేశ్, అచ్చన్నాయుడు**



2లో

# ఆడుదాం ఆంధ్రాలో నిధుల గోల్‌మాల్

(మొదటి పేజి తరువాయి)

గత జగన్ ప్రభుత్వం ఈ కార్యక్రమానికి రూ. 119.19కోట్లు కేటాయించిందని.. దానిలో ఖర్చు చేసింది రూ. 119.11 కోట్లు అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని 47 రోజుల్లో పూర్తిచేశారని చెప్పారు. ఈ మొత్తం నిధులను ఆర్ అండ్ బీ, స్పోర్ట్ శాఖ, జిల్లా కలెక్టర్‌ల ద్వారా ఖర్చు చేశారని గుర్తుచేశారు. స్పోర్ట్స్ కిట్‌ల కోసం రూ.38.55 కోట్లు, టీషర్ట్‌లు, క్యాప్‌ల కోసం రూ. 34.2 కోట్లు, జిల్లా కలెక్టర్‌లు, స్పోర్ట్స్ అకౌంట్స్‌కు రూ.40.93 కోట్లు డిపాజిట్ చేశారని .. దానిలో రూ.21 కోట్లు ఆఫ్ సైటింగ్ చార్జీల కోసం ఖర్చు చేశారని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చెప్పారు. ప్రైజ్ మనీ కోసం రూ.12.21 కోట్లు 41 రోజుల్లోనే ఖర్చు చేశారని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. అనంతరం అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు కల్పించుకుని మాట్లాడారు. 'ఆడుదాం ఆంధ్ర'పై కఠినంగా వ్యవహారించాల్సిన అవసరం ఉందని అయ్యన్న పాత్రుడు అన్నారు. అసెంబ్లీలో ఈ రోజు(సోమవారం) ప్రశ్నోత్తరాల సమయంలో 'ఆడుదాం ఆంధ్ర'పై చర్చ జరిగింది. మాజీ మంత్రి అఖిల ప్రియ మాట్లాడుతూ... గత జగన్ ప్రభుత్వం ఆంధ్రతోనే ఆడుకుందని... కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని కాపాడుతుందని చెప్పారు. ఫుట్‌బాల్‌కు, వాలీబాల్‌కు కూడా తేడా తెలియని అప్పటి మంత్రి ఆర్కే రోజా రూ.120 కోట్లతో గేమ్స్ నిర్వహించారని విమర్శించారు. క్రీడాకారులను ఫోకస్ చేయడం ఎక్కడా జరగలేదని చెప్పారు. మిగతా స్కాంలకు ఈ స్కాంకు చాలా తేడా ఉందన్నారు. మిగతా స్కాంల మాదిరి కాకుండా కళ్ల ముందు గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఇందులో అవినీతి జరిగిందని ఆరోపించారు. 'ఆడుదాం ఆంధ్ర' నిధులను మిస్ యూజ్ చేశారని మండిపడ్డారు. వలంటీర్ల ద్వారా ఫేక్ ఆధార్ కార్డులు తీసుకోని రిజిస్టర్ చేశారని అఖిల ప్రియ అన్నారు. పబ్లిసిటీకి రూ.35 కోట్లు స్టిక్కర్‌లకు, సోషల్ మీడియాకు, హోర్డింగ్‌లకు ఖర్చు చేశారని మాజీ మంత్రి అఖిల ప్రియ చెప్పారు. గెలిచిన క్రీడాకారులకు రూ. 12 కోట్లు అకౌంట్లలో వైసీపీ ప్రభుత్వం వేయలేదని గుర్తుచేశారు. విశాఖపట్నంలో క్లోజింగ్ సెర్మనీ పెట్టి ముందు రూ. 2 కోట్లు అని ఆ తర్వాత.. మరో రూ.3 కోట్లు శాంక్షన్ చేసి ప్రైవేటు సెక్యూరిటీని పెట్టారని అన్నారు. విలేజ్ సచివాలయాల్లో 15000 సచివాలయాలు పార్టిసిపేట్ చేస్తే 35 లక్షల మంది చూడటానికి వచ్చారని చెప్పారు. విశాఖపట్నంలో 35 వేల మంది ఆడియన్స్‌తో కార్యక్రమం చేస్తే అప్పటి సీఎం జగన్ రాలేదని చెప్పారు. విశాఖపట్నంలో పాల్గొన్న వారు ఎంత మందిని ప్రశ్నించారు. ఆ వివరాలపై సంబంధిత అధికారులను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అడిగితే.. ఆ వివరాలు డిలీట్ చేశారని అధికారులు చెప్పారని అన్నారు. రూ.400 కోట్ల రూపాయలు దీనిలో స్కాం జరిగిందని తెలిపారు. దీనికోసం జిల్లాల నిధులను కూడా ఈ కార్యక్రమానికి వాడారని తెలుస్తోందని అఖిల ప్రియ అన్నారు. పలాస తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ..'ఆడుదాం ఆంధ్ర' అనే కార్యక్రమం పెట్టి క్రీడాకారులను అపహాస్యం చేశారని అన్నారు. ఎన్నికల ముందు యువతను ప్రలోభ పెట్టేందుకు ఈ కార్యక్రమం తెచ్చారని ఆరోపించారు. తప్పుడు రిజిస్ట్రేషన్లతో విజేతలను ప్రకటించి కనీసం లెక్కలు కూడా చూపించలేకపోయారని మండిపడ్డారు. నాణ్యత లేని కిట్లు, క్రీడా పరికరాలు, రవాణా చార్జీలు, భోజన వసతి పేరుతో కోట్లకు పైగా కమిషన్లు దోచుకున్నారని ఆరోపించారు. 'ఆడుదాం ఆంధ్ర' ముగింపు కార్యక్రమాలకు వీఐపీలపేరుతో కోట్లు ఖర్చు చేశారని అన్నారు.సీఐడీ విచారణ ఒక్కరోజు మాత్రమే జరిగిందని తెలిపారు. అధికార పక్షం అవినీతిపై ప్రజల ముందు పెట్టాలని ఎమ్మెల్యే గౌతు శిరీష డిమాండ్ చేశారు. రాజమండ్రి అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ.. రాష్ట్ర యువత జీవితాలతో 'ఆడుదాం ఆంధ్ర' పేరుతో మాజీ ముఖ్యమంత్రి జగన్, మాజీ మంత్రి రోజా, శాప్ మాజీ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డిలు ఆడుకున్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు విమర్శించారు. వైసీపీ అగ్రనేతల ఆధ్వర్యంలో అవినీతికి బరితెగించారని చెప్పారు. దీనివెనుక తాడేపల్లి ప్యాలెస్ ఉందని విమర్శలు చేశారు. 120 మంది బ్రాండ్ అంబాసిడర్‌లు ఈ క్రీడలకు నియమించారని తెలిపారు. వారు ఎవరు, వారి అర్హత ఏంటో చెప్పాలని ప్రశ్నించారు. ఎన్నికోట్లు పెట్టి 'ఆడుదాం ఆంధ్ర' కోసం క్రీడాకారులకు కావాల్సిన మెటీరియల్స్ కొన్నారు.. అవి ఎక్కడ ఉన్నాయని ప్రశ్నించారు. సచివాలయ సిబ్బందితో ఈ ఆటలు ఆడించారని విమర్శించారు. సరిగ్గా ఎన్నికల ముందు యువతను ప్రలోభ పెట్టే కార్యక్రమం చేశారని మండిపడ్డారు. 'ఆడుదాం ఆంధ్ర'

కోసం ఎన్ని టీంలు వచ్చాయి, ఎంత మంది ఆడారు, పారితోషికం ఎంతో చెప్పాలని నిలదీశారు. ప్రజా సొమ్మును కొల్లగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు డిమాండ్ చేశారు.

## ఏపీలో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సోము వీర్రాజు



అమరావతి, మార్చి10ఆంధ్ర ప్రగతి :

ఏపీలో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థులు ఖరారయ్యారు. పొత్తు ప్రకారం టీడీపీ మూడు స్థానాలకు పోటీ చేస్తుండగా... జనసేనకు ఒకటి, బీజేపీకి ఒకటి కేటాయించారు. తాజాగా బీజేపీ టికెట్ పై పోటీ చేసే అభ్యర్థిని ఆ పార్టీ హైకమాండ్ ప్రకటించింది. రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజును ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఖరారు చేసింది. సోము వీర్రాజు గతంలోనూ ఎమ్మెల్సీగా పనిచేశారు. కాగా, కూటమి అభ్యర్థులు కాసేపట్లో నామినేషన్లు దాఖలు చేయనున్నారు. టీడీపీ నుంచి బీదా రవిచంద్ర, కావలి గ్రీష్మ, బీటీ నాయుడు పోటీ చేస్తుండగా... జనసేన నుంచి నాగబాబు అవకాశం దక్కించుకున్నారు. ఏపీలో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు మార్చి 20న పోలింగ్ జరగనుంది. అదే రోజు ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## 13 సంస్థలకు భూముల రద్దు

(మొదటి పేజి తరువాయి)

గతంలో 131 సంస్థలకు భూ కేటాయింపులు జరిగాయని వెల్లడించారు. అందులో 31 మందికి కేటాయించిన భూములను కొనసాగిస్తామని వివరించారు.

రెండు సంస్థలకు కేటాయించిన భూముల లొకేషన్ మార్చామని తెలిపారు. మరో 16 సంస్థలకు కేటాయించిన భూముల లొకేషన్ మార్పు, విస్తరణపై నిర్ణయం తీసుకున్నామని మంత్రి నారాయణ వెల్లడించారు. 13 సంస్థలకు కేటాయించిన భూముల రద్దుకు నిర్ణయించామని అన్నారు. గత ప్రభుత్వం కక్ష సాధింపుతో రాజధాని విషయంలో మూడు ముక్కలాట ఆడిందని నారాయణ విమర్శించారు.

## పిఠాపురం పవన్ కల్యాణ్ అడ్డా...

(మొదటి పేజి తరువాయి)



ఆయన కూడా సుదీర్ఘమైన రాజకీయ ప్రయాణం చేశారని, గతంలో ఎన్నో ఇబ్బందులు పడిన విషయం మనందరం చూశామని వివరించారు. అయితే, పదవులు ఎవరికి కేటాయిస్తారనేది ఆయా పార్టీల అధిష్ఠానాలు నిర్ణయం తీసుకుంటాయని నాదెండ్ల స్పష్టం చేశారు. వర్మ విషయం కూడా టీడీపీ అంతర్గత వ్యవహారమని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో ఆయన పవన్ కల్యాణ్ కు ఎంతో సహకరించారని... ఆయనపై తమకు గౌరవం ఉందని, ఆయనకు సముచిత గౌరవం దక్కాలని కోరుకుంటున్నామని తెలిపారు. పవన్ కల్యాణ్ కూడా... అవకాశం ఉంటే తాను పదవి తీసుకోకుండా ఇతరులకు పదవిని ఇచ్చే వ్యక్తి అని నాదెండ్ల కొనియాడారు. ఇక పెండెం దొరబాబు ఇటీవల జనసేనలో చేరడంపై ఓ మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు నాదెండ్ల ఆసక్తికర సమాధానం ఇచ్చారు. వర్మకు చెక్ పెట్టడానికే దొరబాబును పార్టీలోకి ఆహ్వానించారా? అని ఆ రిపోర్టర్ ప్రశ్నించగా... అలాంటిదేమీ లేదని నాదెండ్ల మనోహర్ బదులిచ్చారు. "దొరబాబు గారు ఎన్నికల ముందే పార్టీలోకి వద్దామని అనుకున్నారు. కానీ కొన్ని కారణాల వల్ల రాలేకపోయారు. ఆయన మా కుటుంబంలో ఒకరిగా ఉండే వ్యక్తి... ఎంతో సౌమ్యుడు.... అటువంటి ఆలోచనలేవీ లేవు... చెక్ పెట్టాల్సినంత అవసరం ఏముంది? ఇది పవన్ కల్యాణ్ గారి నియోజకవర్గం... ఇక్కడ ఎవరికి చెక్ పెడతామండీ? కంప్లీట్ గా పిఠాపురం అనేది పవన్ కల్యాణ్ అడ్డా... ఇక దాని గురించి ఆలోచించాల్సిన అవసరంలేదు" అని నాదెండ్ల వివరించారు.

## విశాఖలోని హయగ్రీవ సంస్థకు కేటాయించిన భూములు రద్దు

అమరావతి, మార్చి10ఆంధ్ర ప్రగతి :విశాఖపట్నంలోని హయగ్రీవ సంస్థకు భూముల కేటాయింపునకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ సంస్థకు చేసిన భూకేటాయింపులను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. హయగ్రీవ ఫార్మ్స్ అండ్ డెవలపర్స్‌కు 12.41 ఎకరాల భూములను కేటాయించగా, దీనిని రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సంస్థ నిబంధనలను ఉల్లంఘించినట్లు తేలడంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. వెంటనే భూములను స్వాధీనం చేసుకోవాలంటూ జిల్లా కలెక్టర్‌కు సీసీఎల్ఏ ఉత్తర్వులు జారీ చేసింది. 2008లో హయగ్రీవ సంస్థకు ప్రభుత్వం భూములను కేటాయించింది. వృద్ధులకు, అనాథలకు కాటేజీల నిర్మాణం కోసం దీనిని కేటాయించింది. పదిహేనేళ్లుగా ఈ ప్రాజెక్టు ముందుకు కదలకపోవడంతో ప్రభుత్వం కేటాయింపును రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది.

## ప్రభుత్వ సేవల్లో వందశాతం నాణ్యత

(మొదటి పేజి తరువాయి)

. కిందిస్థాయి ఉద్యోగులు, అధికారులకు ఉన్నతాధికారులు కౌన్సలింగ్ నిర్వహించడం ద్వారా సేవలు మెరుగుపరచాలని సూచించారు. ప్రభుత్వ శాఖల్లో అవినీతి విషయంలో ఏమాత్రం సహించవద్దని అదేశాలు ఇచ్చారు. కరెప్షన్ అనేది ఒక జబ్బులాంటిదని, దీన్ని పూర్తిగా నివారించాల్సిందే అని సీఎం అన్నారు. మెరుగుపడ్డ ఆసుపత్రి సేవలుఆసుపత్రుల్లో అందించే సేవలపై రోగుల నుంచి ప్రభుత్వం అభిప్రాయం సేకరించింది. డాక్టర్‌లు ఆసుపత్రిలో అందుబాటులో ఉంటున్నారా అన్న ప్రశ్నకు 68.6 శాతంమంది ఉంటున్నారని సమాధానమిచ్చారు. డాక్టర్ల ప్రవర్తనపై 71.7 శాతం, సిబ్బంది ప్రవర్తనపై 65.6 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. డాక్టర్‌లు రాసిచ్చిన మందులు ఆసుపత్రిలో ఇస్తున్నారా, ప్రభుత్వ ఆసుపత్రిలో పరిశుభ్రత ఎలా ఉంది అన్న ప్రశ్నల నుంచి కూడా ప్రభుత్వం అభిప్రాయాలు తీసుకుంది. ఈ విభాగంలో 65 శాతం వరకు సంతృప్తి వ్యక్తం అవ్వగా..దీన్ని మరింత మెరుగుపరుచుకోవాలి సీఎం సూచించారు. గత నివేదికలతో పోల్చుకుంటే సేవలు కొంత మెరుగుపడినట్లు చెప్పారు.చెత్త సేకరణఅదే విధంగా మున్సిపల్ సేవల నుంచి కూడా అభిప్రాయం తీసుకున్నారు. మీనుంచి రోజూ చెత్త సేకరిస్తున్నారా, మీ పరిసర ప్రాంతాల్లో చెత్త కుప్పలను 24 గంటల్లోపు తొలగిస్తున్నారా అనే అంశాలపై సమాచారం సేకరించారు. ఈ విషయంలో 67 శాతంమంది అవును అని చెప్పారు. పలు ప్రాంతాల్లో సిబ్బంది కొరత కారణంగా ఇబ్బందులు ఉన్నాయని..వాటిని పరిష్కరిస్తున్నామని ముఖ్యమంత్రికి అధికారులు తెలిపారు.రెవెన్యూ సేవలురెవెన్యూ సేవలకు సంబంధించి మీ పాసుపుస్తకం దరఖాస్తుపై రుసుము కాకుండా ఏవైనా అదనపు ఛార్జీలు తీసుకుంటున్నారా అన్న ప్రశ్నకు అవును అని 24.95 శాతం మంది, మీ అర్జీ గురించి గ్రామ రెవెన్యూ అధికారి విచారణ కొరకు నోటీసు ఇచ్చారా అన్న ప్రశ్నకు ఇచ్చారు అని 40.61 శాతం మంది, మీ అర్జీ గురించి గ్రామ రెవెన్యూ అధికారి క్షేత్రస్థాయిలో విచారణ జరిపారా అన్న ప్రశ్నకు 63.33 శాతం మంది అవును అని సమాధానం ఇచ్చారు. అదే విధంగా మీ సర్వే దరఖాస్తుపై దరఖాస్తు రుసుము కాకుండా అదనపు ఛార్జీలు తీసుకున్నారా అన్న ప్రశ్నకు 22.04 శాతం మంది అవును అని, మీ భూమి సర్వే చేయుటకు మీకు విచారణ తేదీ, సమయం తెలుపుతూ నోటీసు జారీ చేశారా అన్న ప్రశ్నకు అవును అని 59.80 శాతం మంది, మీకు ఇచ్చిన నోటీసు ప్రకారం సర్వేయర్ మీ భూమిని సర్వే చేశారా అన్న ప్రశ్నకు అవును అని 56.51 శాతంమంది సమాధానం ఇచ్చారు. రెవెన్యూ సేవల్లో మార్పు కనిపించాలని సీఎం అధికారులకు సూచించారు. ఈ విభాగంలో మార్పు చూపిస్తే ప్రజల్లో సానుకూలత వ్యక్తం అవుతుందని...ఆ మేరకు అధికారులు పనిచేయాలని సీఎం అన్నారు.భక్తుల పట్ల మర్యాదగా వ్యవహరించాలిదేవాలయాల్లో దర్శనం, వసతులు, పరిశుభ్రత, వంటి వివిధ అంశాలపై భక్తుల అభిప్రాయాలను కూడా ప్రభుత్వం తెలుసుకుంది. దర్శనం మీరు భావించిన సమయంలో జరిగిందా అన్న ప్రశ్నకు 70 శాతం మంది అవును అని, దేవాలయాల్లో మౌలిక వసుతుల, తాగునీరు, వాష్ రూమ్‌లు, వెయిటింగ్ ఏరియా, రవాణా సౌకర్యాలపై 63 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రసాదం తాజాగా, రుచిగా ఉందా అన్న ప్రశ్నకు 81 శాతం మంది అవును అని సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...దేవాలయాల్లో భక్తుల పట్ల మర్యాదగా, సౌమ్యంగా సిబ్బంది వ్యవహరించాలని సూచించారు. దేవాలయాల్లో దేవుని సేవకు వాలంటీర్ల విధానాన్ని అమలు చేయాలని....క్యూలైన్ల నిర్వహణతో పాలు పలు సేవల్లో పనిచేసేందుకు వాలంటీర్లు సిద్ధంగా ఉంటారని...స్వచ్ఛందంగా వచ్చే వారిని సేవలకు ఉపయోగించుకోవాలని సూచించారు. దేవునిసేవలో పని చేసేందుకు చాలా మంది ఆసక్తి చూపిస్తారు...వారికి సరైన శిక్షణ, అవగాహన కల్పించి దేవాలయ సేవలకు వినియోగించుకోవాలని అన్నారు. రాష్ట్రంలో ఒక్కో ప్రాంతంలో ఒక్కో తరహా పూజలు, జాతరలు జరుగుతాయని.... వాటికి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని సీఎం అన్నారు. జాతరలు, ఇతర వేడుకల సందర్భాల్లో అందరికీ వసతి ఇవ్వలేని సమయంలో టెంట్లు ఏర్పాటు చేసి భక్తులకు సౌకర్యాలు కల్పించాలని సూచించారు. వర్క్ ఫ్రం హోంపై సర్వేరాష్ట్రంలో వర్క్ ఫ్రం హోంను ప్రోత్సహించాలని ప్రభుత్వం భావిస్తోంది. వర్క్ ఫ్రం హోంతో పాటు నైబర్ హుడ్ వర్కింగ్, కో వర్కింగ్ విధానాలపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

ఇంటి నుంచే పని విధానంలో వసతులు, అవకాశాలు కల్పించడం, శిక్షణ అందించడం ద్వారా పెద్ద ఎత్తున అవకాశలు సృష్టించాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. ఇందులో భాగంగా ప్రస్తుతం గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది వర్క్ ఫ్రం హోంపై సర్వే నిర్వహిస్తున్నారు. 2.68 కోట్ల మందిని సర్వే చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో ఇప్పటి వరకు 82.06 లక్షల మందిని సర్వే చేశారు.

## ప్రణయ్ హత్య కేసులో తుది తీర్పు వెలువరించిన నల్గొండ కోర్టు

(మొదటి పేజి తరువాయి)

ఈ కేసుతో తమకు సంబంధం లేదని అమృత బాబాయి శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు. తనకు ముగ్గురు పెళ్లికాని పిల్లలు ఉన్నారని జడ్జి దృష్టికి తీసుకెళ్లారు. కాగా, ఈ కేసులో ఏ1గా ఉన్న మారుతిరావు (అమృత తండ్రి) 2020 మార్చిలో ఆత్మహత్య చేసుకున్నాడు.2018లో సెప్టెంబరు 14న మిర్యాలగూడలో ప్రణయ్ హత్య జరిగింది. తన కుమార్తెను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడన్న కసితో మారుతిరావు సుపారీ ఇచ్చి ప్రణయ్ ను హత్య చేయించాడు.కాగా , ఈ కేసు విచారణలో న్యాయస్థానం సమగ్రంగా వ్యవహరించింది. ప్రాసిక్యూషన్ తరపున 78 మంది సాక్షులను విచారించింది. వీరిలో 17 మంది సైంటిఫిక్ అధికారులు నిందితుల మొబైల్ ఫోన్లను విశ్లేషించి, నేరం జరిగిన తర్వాత, ముందు నిందితుల మధ్య సంబంధాలను నిర్ధారించారు. జ్యోతి హాస్పిటల్ వద్ద నమోదైన సీసీ కెమెరా దృశ్యాలు కేసులో కీలక ఆధారంగా మారాయి.అమృతవర్షిణి, ప్రణయ్ కుమార్ తల్లి ప్రేమలత ఇచ్చిన వాంగ్మూలం కూడా ఈ కేసులో కీలకంగా నిలిచింది. నిందితుడు సుభాష్ కుమార్ శర్మను వారు గుర్తించడం కేసును ఛేదించడానికి ఉపయోగపడింది. కేసులో సహకరించిన దర్యాప్తు అధికారులు, సిబ్బందిని న్యాయస్థానం అభినందించింది. మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు నిందితులకు బెయిల్ రాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.దర్యాప్తు అధికారులు నిందితులు తలదాచుకున్న హోటల్స్, లాడ్జీలలోని రికార్డులను సేకరించారు. ప్రతి సాక్ష్యాన్ని క్షుణ్ణంగా పరిశీలించి కోర్టుకు సమర్పించారు.

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలకు నామినేషన్లు

అమరావతి, మార్చి10ఆంధ్ర ప్రగతి :

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా తెదేపా నేతలు బీటీ నాయుడు, బీద రవిచంద్రయాదవ్, కావలి గ్రీష్మ నామినేషన్లు దాఖలు చేశారు. అసెంబ్లీ ఆవరణలో రిటర్నింగ్ అధికారికి వీరు నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ దఫాలో మొత్తం ఐదు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అవుతుండగా, ఎమ్మెల్యేల సంఖ్యాబలం దృష్ట్యా ఎన్డీయేకు అన్ని స్థానాలూ గెలుచుకునే అవకాశముంది. వెనుకబడిన వర్గాలకు చెందిన బీటీ నాయుడు, బీద రవిచంద్రయాదవ్.. ఎస్సీ సామాజికవర్గం కావలి గ్రీష్మకు తెదేపా అవకాశం కల్పించింది. జనసేన నుంచి నాగబాబు, భాజపా తరఫున సోము వీర్రాజు అభ్యర్థిత్వాలు ఖరారైన విషయం తెలిసిందే. ఇప్పటికే నాగబాబు నామినేషన్ దాఖలు చేశారు. తరవాత బిజెపి నుంచి సోమువీర్రాజు నామినేషన్ దాఖలు చేశారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యుల కోటాలో ప్రకటించిన ఐదు శాసన మండలి సభ్యుల ఎన్నికకు కూటమికి చెందిన నలుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చివరి రోజైన సోమవారం నామినేషన్లు దాఖలు చేశారు. టీడీపీ, జనసేన, బీజెపి కూటమి లోని జనసేన పార్టీ అభ్యర్థిగా కొణిదెల నాగబాబు గత శుక్రవారం నామినేషన్ దాఖలు చేయగా, టీడీపీకి చెందిన ముగ్గురు అభ్యర్థులు ,బీజెపీ కి చెందిన సోమువీర్రాజు నామినేషన్లు దాఖలు చేయడంతో మొత్తం ఐదు స్థానాలకు ఐదురుగు కూటమి అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేయడం జరిగింది. తొలుత టీడీపీకి చెందిన ముగ్గురు అభ్యర్థులు వరుసగా బీద రవిచంద్ర, బి.టి.నాయుడు, కావలి గ్రీష్మ తమ నామినేషన్లను దాఖలు చేయగా తుదుపరి బీజెపీ కి చెందిన సోము వీర్రాజు నామినేషన్ దాఖలు చేశారు. తదుపరి ఈ నలుగురు అభ్యర్థులు తమ రెండో సెట్టు నామినేష్ పత్రాలను కూడా దాఖలు చేయడం జరిగింది. రాష్ట్ర శాసన సభ భవనంలో రిటర్నింగ్ అధికారి ,రాష్ట్ర శాసన మండలి ఉప కార్యదర్శి ఆర్. వనితా రాణికి వరుసగా తమ నామినేషన్ పత్రాలను అందజేశారు. రిటర్నింగ్ అధికారి ఆర్. వనితా రాణి ఆయా నామినేషన్ పత్రాలను పూర్తిగా పరిశీలించిన పిదప ఒక్కొక్కరిచే ప్రతిజ్ఞ చేయించారు.ఎం.ఎల్.సి. అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన బీద రవిచంద్రతో పాటు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, శాసన సభ్యులు పి.విష్ణుకుమార్ రాజు హాజరయ్యారు. నామినేషన్ దాఖలు చేసిన బి.టి.నాయుడు తోపాటు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు, పి.విష్ణుకుమార్ రాజు హాజరు కాగా, మరో అభ్యర్థి కావలి గ్రీష్మతో పాటు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, శాసన సభ్యులు కె.లలిత కుమారి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, శాసన మండలి చీఫ్ విప్ పి. అనురాధ హాజరయ్యారు. కూటమిలోని బీజెపీకి చెందిన అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన సోము వీర్రాజుతో పాటు రాష్ట్ర ఆరోగ్య, వైద్య , కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు, పి.విష్ణుకుమార్ రాజు హాజరయ్యారు. సహాయ రిటర్నింగ్ అధికారులు,ఆంధ్రప్రదేశ్ శాసన సభ సహాయ కార్యదర్శులు ఆర్. శ్రీనివాసరావు మరియు ఎం. ఈశ్వరరావు నామినేషన్ తదితర పత్రాల పరిశీనలో రిటర్నింగ్ అధికారి సహకరించారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం 11 మార్చి 2025

# యువత పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.

## -ఎమ్మెల్సీ ఇస్సాక్ భాష.

ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 10:
వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మార్చి 12వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న యువత పోరుబాట కార్యక్రమాన్ని యువత, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ ఇసాక్ బాషా పిలుపునిచ్చారు. ఈ మేరకు నంద్యాల పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఇసాక్ భాష అధ్యక్షతన యువత పోరుబాట కార్యక్రమం సంబంధించిన పోస్టర్ ను వారు ఆవిష్కరించడం జరిగింది.
అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ ఇసాక్ బాషా మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని నమ్మబలికి వారి ఓట్లను దండుకొని అధికారాన్ని చేపట్టారని యువతను దగా చేశారని, మోసపూరితపు వాగ్దానాలను చెప్పి ఏ ఒక్కటీ అమలు చేయలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని మాట ఇచ్చి మోసం చేశారని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు అసెంబ్లీ సాక్షిగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం సాధ్యం కాదని చెప్పడం ఎంతో దారుణం అన్నారు. చంద్ర బాబు తనదైన నైజాన్ని ప్రదర్శించారని ఎద్దేవా చేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని, హామీలను తూచా తప్పకుండా అమలు చేశారని, మాట ఇచ్చి నెరవేర్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. విద్యార్థులను దగా చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విధి విధానాలను ఎండ కట్టేందుకు యువత కదలి రావాలని పిలుపునిచ్చారు. యువత, విద్యార్థుల తరఫున న్యాయం జరిగే వరకూ వైఎస్ఆర్ పార్టీ పోరాటం చేస్తుందని పేర్కొన్నారు విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ తదితర వాటిని చెల్లించే వరకు తమ పోరాటాలు ఆగవన్నారు. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి అధికారంలో ఉన్న కాలంలో రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలు




మంజూరు చేశారని, అయితే వాటిని నిర్వీర్యం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేట్ పార్టనర్షిప్ మోడ్లో వారికి దారా దత్తం చేశారన్నారు. అంతేకాకుండా పులివెందులలో మంజూరైన మెడికల్ సీట్లను అవసరం లేదని ప్రభుత్వానికి ఉత్తరం రాయడం దారుణమైన చర్యలకు అద్దం పడుతున్నాయని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అపద్ధ వాగ్దానాలను ఎండగట్టేందుకు ఈనెల 12వ తేదీ అన్ని జిల్లా కేంద్రాలలో చేపడుతున్న యువత పోరుబాట కార్యక్రమంలో యువత విద్యార్థులకు ప్రజలు మద్దతు పలకాలని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మాభూన్నిసా, నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, రాష్ట్ర మాజీ ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకుడు దేశం సుధాకర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి దేవనగర్ భాష, వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి హరి ప్రసాద్, వైఎస్ఆర్సిపి మేధావుల సంఘంజిల్లా అధ్యక్షుడు రస్సులు అజాద్, వైఎస్ఆర్సిపి జిల్లా మున్సిపల్ ప్రెసిడెంట్ టివై శివయ్య , వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఎం తిరుపతి, వైఎస్ఆర్సిపి జిల్లా కౌన్సిలర్ ప్రెసిడెంట్ రమణ, వైఎస్ఆర్సిపి కౌన్సిలర్స్ ఆరిఫ్ నాయక్ ,మేసా చంద్రశేఖర్, చంద్రశేఖర్ రెడ్డి, భాషిద్, కో ఆప్షన్ సభ్యుడు సలాం ముల్ల, వైసిపి నాయకులు రహంతుల్లా, గన్ని కరీం, సాయిరాం రెడ్డి గోపాల్ రెడ్డి, కాల్వ నాగరాజు, అంజి, కుమ్మరి రాముడు తదితరులు పాల్గొన్నారు.

# తపాలా శాఖ సంస్కరణలతో తలబాదుకుంటున్న ప్రజానీకం.!

-నిమ్మరాజు చలపతిరావు.

ఆంధ్ర ప్రగతి గుంటూరు, మార్చి 10:
ఆర్థిక లావాదేవీల్లో ప్రపంచ వ్యాప్తంగా జాతీయ, రాష్ట్ర, ప్రైవేటు బ్యాంకులు ఒకవైపు తీవ్రంగా పోటీ పడుతుండగా.. తపాలా శాఖ ఆధ్వర్యంలో అట్టహాసంగా ప్రారంభించిన బ్యాంకింగ్ సేవలు రోజురోజుకూ కునారిల్లిపోతున్నాయి. సరైన సేవలు అందక గంటల తరబడి వేచి చూస్తున్న ప్రజానీకం ఏంచేయాలో దిక్కుతోచని స్థితిలో 'ఇదేం ఖర్మరా బాబూ'.. అంటూ తలలు బాదుకుంటున్నారు.
తపాలా శాఖలో గత ఆరు మాసాలుగా తీసుకొస్తున్న సంస్కరణలతో అన్ని వర్గాల ప్రజానీకం బేజారెత్తిపోతున్నారు. తపాలా శాఖ కొత్త చట్టం రావడం రావడమే ముందుగా మీడియాపై వేటుపడింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి పత్రికల పోస్టింగ్ కు వున్న రాయితీలు రద్దయ్యాయి. తాజాగా బ్యాంకింగ్ సేవల ఏటీఎం




కార్డులు రద్దయ్యాయి. ఈ విషయమై ప్రజల్లో అవగాహనకు ఎక్కడా కనీస ప్రచారం కూడా జరగలేదు. ఇక విచిత్రం ఏమిటంటే, పోస్టాఫీసులకు వెళితే విత్ డ్రాయల్ ఫారం వినియోగించుకోమంటూనే, గంటల తరబడి క్యూలైన్ లో వేచి వున్నాక, అలా కుదరదు ఎపుడో తీసుకున్న చెక్ బుక్ తీసుకురండని సిబ్బంది దురుసుగా ఉచిత సలహాలిస్తున్నారు. ఈ రెండు అంశాలపై ప్రతి పోస్టాఫీస్ కౌంటర్ వద్ద కనీసం నోటీసులు అంటించిన దాఖలాలు కూడా లేవు పోస్టాఫీసులలో సోమవారం నెట్వర్క్ కూడా పనిచేయక వినియోగదారులు, బ్యాంకింగ్ సేవల ఖాతాదారులు నానా అగచాట్లు పడ్డారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. కేంద్ర కమ్యూనికేషన్స్, తపాలా శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కార్యాలయానికి కూతవేటు దూరంలోని గుంటూరు బ్రాడీపేట ప్రధాన కార్యాలయంలో సైతం ఇదే తంతు కొనసాగింది. ఈ ఆధునిక తపాలా ఇక్కట్లు చూసి నగరవాసులు నివ్వెరపోతున్నారు.

# రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి.

## -భారత విప్లవ కమ్యూనిస్ట్ పార్టీ. జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 10: నంద్యాల జిల్లా గడివేముల గ్రామంలో భారత విప్లవ కమ్యూనిస్ట్ పార్టీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చెయ్యాలని గోడపత్రికలను విడుదల చేశారు. అనంతరం జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ చంద్రుడు బాషా తదితరులు మాట్లాడుతూ.. సత్యసాయి జిల్లా కదిరిలో ఏప్రిల్ 22,23,24,న జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చెయ్యాలని వారు కోరారు. రాష్ట్రంలో అధికారంలో వున్నా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు పరచడం లో విఫలమైందని రాష్ట్రం లో మహిళలకు ఉచిత బస్ ప్రయాణం నీటిమీద బుడగలా తయారైందని వారు ఆరోపించారు. అందరికి సూపర్ సిక్స్ పధకాలు అమలులోకి తీసుకరావడం లో కూటమి ప్రభుత్వం విఫలమైనదన్నారు. ఫింఛన్లు పెంచుతామని చెప్పిఉన్నావాటికి మంగళం పాడే విధంగా సాకులు వెతుకుతున్నారని వారు ఆరోపించారు రాష్ట్రంలో నిత్యావసర ధరలు ఆకాషాన్ని అంటుతున్నాయని వాటిని అదుపులో తీసుకరావడం లో పూర్తిగా విఫలమైయ్యారాని అన్నారు కర్నూల్ జిల్లా నంద్యాల జిల్లాలో వలసలను నివారించడంలోను వేసవి కాలం ఆరంభం అయి గ్రామాల్లో నీళ్లు దొరకడం లేదు కానీ బెల్ట్ షాపుల్లో మద్యం మాత్రం పూళ్లుగా దొరుకుతుందని వారు ఏద్దేవా చేశారు ఇకానైనా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని వారు డిమాండ్ చేశారు.

# వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారు.

## -ఆ నష్టాన్ని కేంద్ర ప్రభుత్వం భర్తీచేయాలి. -లోక్ సభలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా మార్చి 10:
గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఆంధ్రప్రదేశ్ లో కేంద్ర ప్రభుత్వం అందించే పీఎం శ్రీ పథకం నిధులు సకాలంలో అంధక విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని, ఆ నష్టాన్ని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ భర్తీ చేసి ఆంధ్రప్రదేశ్ లోని విద్యార్థులను ఆదుకోవాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.సోమవారం ఢిల్లీలో లోక్ సభ ప్రశ్నోత్తరాల సమయంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ప్రకారం, కేంద్ర వాటాను స్వీకరించిన 30 రోజులలోపు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర, రాష్ట్ర వాటాలను ఖాతాకు బదిలీ చేయాలని, అయితే, 2023-24 ఆర్థిక సంవత్సరంలో, వైసీపీ ప్రభుత్వం మొదటి విడత బదిలీని 136 రోజులు ఆలస్యం చేసిందని, 142 రోజుల తర్వాత కూడా రెండవ విడత బదిలీ కాలేదని, ఈ జాప్యాల కారణంగా పీఎం శ్రీ పథకం అమలు తీవ్రంగా ప్రభావితం చేశాయని, దీంతో విద్యార్థులకు




చాలా అవసరమైన విద్యాపరమైన మౌలిక సదుపాయాలు, సంస్కరణలు లేకుండా పోయాయని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్ సభలో ఆవేదన వ్యక్తం చేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ కు కేంద్ర ప్రభుత్వం రూ.212 కోట్లు కేటాయించినప్పటికీ, కేవలం 50% నిధులు మాత్రమే విడుదలయ్యాయని, 2024-25 ఆర్థిక సంవత్సరంలో 420 కోట్లలో కేవలం 21% మాత్రమే పంపిణీ చేయబడిందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్ సభలో ప్రశ్నించారు. గత వైసీపీ ప్రభుత్వ అసమర్థత, నిధుల బదిలీలలో జాప్యం, విద్యా సంస్కరణల పట్ల నిబద్ధత లేకపోవడం వల్ల ఆంధ్రప్రదేశ్లో పీఎం శ్రీ పథకం పంపిణీ, వాటి అమలును నేరుగా అడ్డుకోవడం లేదా? రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యంతో రాష్ట్రంలోని విద్యార్థులు ఇబ్బందులు పడకుండా కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందని, ఆ నష్టాన్ని కేంద్రం భరించి ఆగిపోయిన నిధులు విడుదల చేసి మా రాష్ట్ర విద్యార్థులను ఆదుకోవాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిని లోక్ సభలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

# డిఆర్డిఏ ఆధ్వర్యంలో మహిళలకు ప్రశంసా పత్రాల పంపిణీ



ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 10: స్రవంతి మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పోయిన నెల 23వ తేదీ నుండి 25వ తేదీ వరకు 40 మంది మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా జరిగిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న లబ్ధిదారులకు సోమవారం డిఆర్డిఏ వెలుగు ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ద్వారా సర్టిఫికెట్ల పంపిణీ జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెలుగు ప్రాజెక్ట్ డైరెక్టర్ వై బి శ్రీధర్ రెడ్డి పాల్గొనడం జరిగినది. శిక్షణ తీసుకున్న ఈ నెలవై మందికి ఏదో ఒక ఆర్థిక ఆదాయ అభివృద్ధి కార్యక్రమము వారికి అనుగుణంగా చేయడానికి కావలసిన సహకారం అందిస్తామని బ్యాంకు నుంచి రుణాలు వచ్చే విధంగా చేస్తామని ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డిఆర్డిఏ వెలుగు ప్రాజెక్టు డైరెక్టర్ వైవి శ్రీధర్ రెడ్డి చెప్పడం జరిగింది అంతేకాకుండా ఆ ప్రతి మహిళ అదనంగా ప్రతి కుటుంబంలో వారికి అనుగుణంగా ఆదాయ అభివృద్ధి కార్యక్రమం ఏర్పాటు చేసుకోవాలని భవిష్యత్తులో వాటికి అవసరమైన ఎటువంటి శిక్షణలైనా కూడా మండల సమాఖ్య ద్వారా ఇప్పిస్తామని చెప్పడం జరిగినది అదేవిధంగా అన్ని బ్యాంకుల నుండి పి ఎం ఈ జి పి పథకం ద్వారా మన మండలం నుండి ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని వాటికి అవసరమైన ఆర్థిక వనరులు సమకూర్చడానికి పూర్తి సహకారం అందిస్తామని చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన డిఆర్డిఏ వెలుగు ప్రాజెక్ట్ డైరెక్టర్ వై బి శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా స్కిల్ డెవలప్మెంట్ సర్టిఫికెట్లను పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి బ్యాంకులకు సంబంధించి ఎల్ డి ఎం రాజేంద్ర బాబు మరియు స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఈడీ ప్రతాపరెడ్డి అదేవిధంగా నంద్యాల క్లస్టర్ ఏరియా కోఆర్డినేటర్ నాగేంద్రప్రసాద్ జిల్లా స్థాయిలో జీవనోపాదుల కార్యక్రమం డిపిఎం బాబురావు మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు మరియు వెలుగు ఏపిఎం. సీసీలు శిక్షణ తీసుకున్న 40 లబ్ధిదారులు పాల్గొనడం జరిగినది.

# విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నంద్యాలలో భారీ నిరసన ర్యాలీ

ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 10: రాయచోటిలో హిందువులపై జరిగిన దాడులు, అక్రమ అరెస్టులకు నిరసనగా విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో పరివార క్షేత్రాలు,బిజెపి, దేవాలయ కమిటీలు,ధార్మిక సంఘాలు కలసి నంద్యాలలో భారీ నిరసన ర్యాలీ కార్యక్రమం జరిగింది. ఈ ర్యాలీ కార్యక్రమం విశ్వహిందూ పరిషత్ కార్యాలయం నుండి మొదలై శ్రీనివాస్ సెంటర్,వివేకానంద సర్కిల్, గాంధీ చౌక్ మీదుగా జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు బుగ్గన చంద్రమౌళీశ్వర రెడ్డి మాట్లాడుతూ..
1)అక్రమంగా కేసులు పెట్టిన హిందూ భక్తులను వెంటనే విడుదల చేయాలి.
2) వీరభద్ర స్వామి పార్వేట ఉత్సవాల్లో హిందూ భక్తులపై దాడి చేసి మహిళలు పిల్లలు అని చూడకుండా విచక్షణారహితంగా కొట్టిన ఎస్ఐ గారిని వెంటనే సస్పెండ్ చేయాలి.3) హిందువులు జరుపుకుంటున్న ఉత్సవాలకు ప్రభుత్వం తరఫున, పోలీస్ శాఖ వారు తగిన భద్రతా




చర్యలు,సదుపాయాలు కల్పించాలి. ఈ కార్యక్రమం అనంతరం వినతి పత్రాన్ని కలెక్టర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర బజరంగ్దళ్ సంయోజక్ పోలేపల్లి సందీప్, పరిషత్తు జిల్లా కార్యదర్శి కిషోర్ కుమార్ ,కమ్మయ్య, నాగరాజు,విశ్వనాథ్ రెడ్డి, రామాంజనేయులు,బిజెపి జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు,మేడా మురళి,సుధాకర్ పాల్గొన్నారు.



# ఐగాట్ కర్మయోగి యాప్ ద్వారా ఉద్యోగులు నైపుణ్యాన్ని పెంపొందించుకోండి

## పి4 సర్వే ద్వారా ప్రజల నుండి అభిప్రాయాలు సేకరించండి జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మార్చి 10:** ఐగాట్ కర్మయోగి ద్వారా ఉద్యోగులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా ఐగాట్ కర్మయోగి యాప్, పి4 సర్వేలపై జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఐగాట్ (ఇంటిగ్రేటెడ్ గవర్నమెంట్ ఆన్లైన్ ట్రైనింగ్) కర్మయోగి యాప్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగులు తమ నైపుణ్యాలను పెంపొందించుకునే అవకాశం కల్పించిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుంటూ నైపుణ్య మెలకువలను తెలుసుకొని విధులు నిర్వహించాలని సూచించారు. ఈ ఆన్లైన్ కోర్సుల్లో దాదాపు 1865 కోర్సులు అందుబాటులో ఉన్నాయని నాలుగవ తరగతి స్థాయి అధికారి నుండి జిల్లా ఉన్నత స్థాయి అధికారి వరకు అధికారి స్థాయి వరకు అందరూ శిక్షణలో పాల్గొని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. యాప్ లో నిర్వహించిన మూడు కోర్సుల వీడియోలను క్షుణ్ణంగా విని ఆన్సర్ చేయాలన్నారు. కోర్సు పూర్తి చేసిన తరువాత సర్టిఫికేట్స్ కూడా పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. అధిక శాతం మార్కులు సాధించిన వారికి ప్రభుత్వం నుండి ప్రోత్సాహకాల కూడా లభిస్తాయని కలెక్టర్ తెలిపారు. ఈ కోర్సులు దృశ్య మాధ్యమం, వినడం, చూడడం ద్వారా పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. ఫాస్ట్ ఫార్వర్డ్ చేసినట్లయితే ప్రశ్నలు రావడం జరగవన్నారు. ఉద్యోగుల సిఎఫ్ఎంఎస్ ఐడి మరియు మొబైల్ నెంబర్ల ద్వారా లాగిన్ కావాలన్నారు. ఐగాట్ కర్మయోగి యాప్ మొబైల్ లోని ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకొని పూర్తి చేయాలన్నారు. ఈ కోర్సును ప్రభుత్వ ఉద్యోగులందరూ మార్చి 15వ తేదిలోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సచివాలయ సిబ్బంది కూడా సదరు కోర్సుల్లో పాల్గొని త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం మొబైల్ లో ఐగాట్ యాప్ లో నమోదు విధానంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సిబ్బందికి అవగాహన కల్పించారు.

### పి4 సర్వే ద్వారా ప్రజల అభిప్రాయాలను సేకరించండి : జిల్లా కలెక్టర్

పి4 సర్వే ను క్యూర్ కోడ్ స్కాన్/లింక్ ద్వారా లాగిన్ అయ్యి ఉత్పన్నమయ్యే 11 ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అందులోని పథకాలకు, దాతలకు, స్వీయకర్తలకు ఎలాంటి పేర్లు పెట్టాలన్న అంశాలపై ప్రశ్నలు ఉంటాయన్నారు. అదే విధంగా ఏ రంగానికి సంబంధించైనా కూడా ప్రజలు కొత్తగా ఏవైనా సలహా, సూచనలు కూడా ఇచ్చే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అధికారులు అందరూ సదరు సర్వేను ఈనెల 25వ తేదీలోగా పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉగాది నాటికి గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా పి4 సర్వేను ప్రారంభించే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ వివరించారు.

# సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయండి

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మార్చి 10:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సారా నిర్మూలనకు ప్రభుత్వం "నవోదయం 2.0" పేరుతో ఒక కార్యక్రమాన్ని ప్రారంభించిందని.... ఈ మేరకు నంద్యాల జిల్లాను సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదుల స్వీకరణకు ముందు సారా నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపర్డెంట్ రవికుమార్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో నాటు సారాను అరికట్టేందుకు సంబంధిత అధికారులందరూ సమన్వయం చేసుకొని ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 19 గ్రామాల్లో నాటు సారా తయారీ కేంద్రాలను గుర్తించారని ఈ ప్రాంతాల నుండి అక్రమ రవాణా నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మరో 129 గ్రామాల్లో నాటు సారా విక్రయ కేంద్రాలు ఉన్నాయని వీటన్నింటినీ నిర్మూలించే బాధ్యత రెవెన్యూ, పోలీస్, అటవీ, ఎక్సైజ్ అధికారులు పూర్తిస్థాయి శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సారా తయారు చేసే వ్యక్తులు కచ్చితంగా పునరావాసం కల్పించాలని కోరుతారని ఇందుకు సంబంధించి డిఆర్డిఎ, డ్వామా అధికారులు పునరావాస కల్పనకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సారా తయారు చేసే వ్యక్తుల జీవన ప్రమాణాలకు, స్వయం ఉపాధికి జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపర్డెంట్ రవికుమార్ మాట్లాడుతూ నాటు సారా తయారీ చేసే వ్యక్తులు, తరలించే వారు, విక్రయించే వారిని గుర్తించి వివరాలు సేకరించేందుకు గ్రామ, మండల స్థాయిలో రెవెన్యూ, పోలీసు, రెవెన్యూ అటవీ ఎక్సైజ్ అధికారులతో పాటు సర్పంచులు, మహిళా సంఘాల సభ్యులు, స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేసి గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసామన్నారు. ఈ కమిటీల ద్వారా సారా వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు, బెల్లం సరఫరా చేసే వ్యాపారులకు అవగాహన కల్పిస్తామన్నారు. ఇప్పటివరకు గుర్తించిన వారిపై బైండోవర్ నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం నాటు సారా రహిత ఆంధ్ర ప్రదేశ్ దిశగా నవోదయం 2.0 పోస్టర్ ను కలెక్టర్, జెసిలు ఆవిష్కరించారు

# పిజిఆర్ఎస్ దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిష్కరించండి

## పిజిఆర్ఎస్ కు 220 దరఖాస్తులు -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మార్చి 10:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి నిర్ణీత కాల పరిమితిలోపు పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తున్న పిజిఆర్ఎస్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. స్వీకరించిన ఫిర్యాదులన్నింటినీ డాక్యుమెంట్లతో సహా పిజిఆర్ఆర్ఎస్ పోర్టల్ కు అప్లోడ్ చేయాలన్నారు. సీఎం కార్యాలయం నుండి వచ్చిన అనాలసిస్ రిపోర్టును క్షుణ్ణంగా అధ్యయనం చేసి గ్యాప్ ను సరి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమస్యను సరైన రీతిలో పరిష్కరించకుండా ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లో ముగించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించిన ఫోటోలను అప్లోడ్ చేయాలన్నారు. ఫిర్యాదుదారులు సంతృప్తి చెందేలా ఎండార్స్ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.

### పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు.

1) నంద్యాల పట్టణం శ్రీనివాస సెంటర్ లో ఉన్న న్యూ మెట్రో షూ మార్ట్ లో MRP ధరల కంటే షూస్ ను అధిక ధరలకు వినియోగదారులకు విక్రయించడమే కాకుండా దురుసుగా ప్రవర్తిస్తున్నారని సంబంధిత దుకాణదారులపై చర్యలు తీసుకోవాలని పట్టణ నివాసి మధుశేఖర్ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించారు.

2) డోన్ మండలం ఉడుములపాడు గ్రామ వాస్తవ్యుడు లక్ష్మయ్య తనకు గ్రామ పొలిమేర లో సర్వే నంబర్ 176/2 లో 1.50 సెంట్ల పొలం ఉన్నదని.... మా పూర్వీకుల నుండి సాగు చేసుకుంటున్నామని ప్రస్తుతం సంబంధిత పొలంను మిగులు భూమిగా ఆన్లైన్లో చూపిస్తోందని తనకు న్యాయం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో 220 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ విథిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయండి

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మార్చి 10:** స్వర్ణాంధ్ర–స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లాను ప్లాస్టిక్ రహిత నంద్యాల జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో అర్జీల పరిష్కారం పై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర–స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో జిల్లాను ముందంజలో ఉంచడంతోపాటు ప్లాస్టిక్ రహిత నంద్యాల జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. దూరదృష్టితో ప్రభుత్వం స్వచ్ఛంద కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తూ... ప్రతి శాఖకు లాగిన్ ఇచ్చి సదరు కార్యక్రమాలను నిర్వహించి అప్లోడ్ చేయడంలో ఎందుకు ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ ప్రశ్నించారు. సచివాలయ సిబ్బంది చేపట్టిన సర్వేల్లో అర్బన్ ప్రాంతాలలోనే అధిక శాతం పెండింగ్లో ఉందని మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పెండింగ్ సర్వేను పూర్తి చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 15వ తేదిన జరిగే స్వర్ణాంధ్ర–స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో కలెక్టరేట్ మొత్తం ప్లాస్టిక్ ను బ్యాన్ చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం అనంతరం ప్లాస్టిక్ రహిత స్వచ్ఛ కార్యాలయంగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. శని, ఆది వారాల్లో ప్రజా ప్రతినిధులు గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుతోందని సదరు అర్జీలను ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

వేసవి కాలాన్ని దృష్టలో ఉంచుకొని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే ప్రజలు ఎవ్వరూ ఇబ్బంది పడకూడదనే ప్రభుత్వం పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని ఉ.9:30 గం.లకు ప్రారంభించి మ.12:30 గం.లకు పూర్తిచేసేలా ఆదేశించిందన్నారు. పిజిఆర్ఎస్ కార్యక్రమంలో గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయి అధికారులు కూడా గుర్తించని చిన్న చిన్న అంశాలను కూడా గుర్తించి గ్రీవెన్స్ నెంబరు తో సహా సహా గ్రూపులో ముఖ్యమంత్రి కార్యదర్శి పోస్ట్ చేయడం జరుగుతోందని...ప్రభుత్వం లక్ష్యాలను గుర్తెరిగి అందుకనుగుణంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# కుట్టు మిషన్ల శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మార్చి 10:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, బిసి కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రారంభించిన కుట్టు మిషన్ల శిక్షణ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, బిసి కార్పొరేషన్ ఈడి జాకీర్ హుస్సేన్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, బిసి కార్పొరేషన్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్లలో శిక్షణను ఇచ్చి వారి కాళ్ళ మీద వారు నిలబడేలా సహాయ సహకారాలు అందజేయడం జరిగిందన్నారు. ప్రతి నియోజకవర్గంలో 500 మందికి శిక్షణ ఇచ్చేలా కార్యక్రమాన్ని రూపొందించామని అందుకు 18 సం.ల నుండి 50 సం.ల వయస్సు ఉన్న మహిళలు అర్హులని వారికి రేషన్ కార్డు, ఆధార్ కార్డు, మొబైల్ ఫోన్ ఉండేలాగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 3,440 మందికి శిక్షణ ఇచ్చేలా ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించిందన్నారు. ఓబిఎంఎస్ సైట్ ద్వారా ఆసక్తి కలిగి మహిళలను సచివాలయ సిబ్బంది నమోదు చేసుకోవాలన్నారు. ఈ శిక్షణ కోర్సుల వ్యవధి 4 గంటల, 6 గంటలు, 8 గంటలకు కోర్సును విభజించడం జరిగిందని ఆసక్తిని బట్టి ఏ కోర్సు నైనా ఎంచుకునే అవకాశం ఉంటుందన్నారు. సదరు కోర్సుల్లో హాజరయ్యే సమయంలో ఎఫ్ఆర్ఎస్ ద్వారా హాజరు తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. 75 శాతం హాజరు శాతం ఉన్న వారికి కుట్టు మిషన్లు కూడా అందజేయడం జరుగుతుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో మహిళకు శిక్షణను ఇవ్వడానికి హాలును గుర్తించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎన్ఎండి ఫిరోజ్.





ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 10: నంద్యాల టౌన్ 38 వ వార్డు నందమూరి నగర్ నందుగల మసీద్–ఏ–హాఫ్స మసీదులో టిడిపి నాయకులు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఒక్కపొద్దు ఉన్న ముస్లింల కోసం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని ఆ అల్లా దీవెనలు అందరిపై ఉండాలని అందరూ సుఖసంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తాటికొండ బుగ్గ రాముడు, దేరెడ్డి శివ నాగిరెడ్డి, ముర్తుజా వలి, మరాఠీ సూరి, కామిని మల్లికార్జున , ఉప్పరి సురేష్ కుమార్, బద్రిశెట్టి రవి, ఇసుక చాంద్, భాస్కర్, ఖాజా ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రుక్మిణి సమేత పాండురంగ స్వామి 32 వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎండి ఫిరోజ్.







ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ మార్చ్ 10: నంద్యాల మండలంలోని చాపిరేవుల మజార గ్రామమైన పాండురంగాపురం గ్రామంలో వెలసిన శ్రీ రుక్మిణి సమేత పాండురంగ స్వామి 32వ వార్షికోత్సవ కార్యక్రమంలో నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ప్రత్యేక పూజలు నిర్వహించా రు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ గుడిలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ రుక్మిణి సమేత పాండురంగ స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని నంద్యాల అభివృద్ధి చెందాలని కోరారు. అనంతరం ఫిరోజ్ ని నిర్వాహకులు శాలువాతో సన్మానించారు. అనంతరం భోజన కార్యక్రమంలో ఫిరోజ్ పాల్గొని భక్తాదులకు భోజనాలు వడ్డించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాండురంగాపురం పంచాయతీ ఇన్చార్జి గుదిబండ ఆదిరెడ్డి, కాచిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి,మారుతి ప్రసాద్, గుది బండ సతీష్ రెడ్డి, జయేశ్వర్ రెడ్డి, బసి రెడ్డి, టి.బసి రెడ్డి, అంజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వార్డులలో జరుగుతున్న రోడ్లు, కాలువ పనులను పర్యవేక్షించిన ఎన్ఎండి ఫిరోజ్.





ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 10::నంద్యాల పట్టణ శివారులోని 37, 38 వార్డులు నందమూరి నగర్ , వైఎస్ఆర్ నగర్ లో నూతనంగా నిర్మిస్తున్న రోడ్డును మరియు కాల్వ పనులను నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఎన్నికలలో అలాగే వార్డు పర్యటనలో ఇచ్చిన మాట ప్రకారం రోడ్లు కాలువలు నిర్మించడం జరుగుతుందన్నారు. నంద్యాల అభివృద్ధి తెలుగుదేశం పార్టీ హయాంలోనే జరుగుతుందని తెలియజేశారు. గతంలో కూడా తెలుగుదేశం పార్టీ హయాంలో వేసిన రోడ్లు కాలువలే తప్ప గత వైసిపి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి శూన్యం అన్నారు. ప్రజలు మెచ్చిన ప్రజా ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వమని, చంద్రబాబు నాయుడు అభివృద్ధి చేస్తున్నారని నంద్యాలను త్వరలో మంత్రి ఫరూక్ సహకారంతో నంద్యాల నందనవనంగా చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 38వ వార్డు టిడిపి నాయకులు దేరెడ్డి శివనాగిరెడ్డి, బుగ్గ రాముడు, మరాఠి చూరి, కామిని మల్లికార్జున, ఉప్పరి సురేష్ కుమార్, భద్రశెట్టి రవి, ఇసుక చాంద్, భాస్కర్, కాజా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీలుగా ఎన్నికైన వారికి అభినందనలు తెలిపిన ఎన్ఎండి ఫిరోజ్.




ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 10: శాసనమండలిలో పార్టీ మరియు ప్రజల వాణిని వినిపించడంతోపాటు.. ప్రతిపక్ష కుటిల విమర్శలను తిప్పికొట్టడంలో సమర్థవంతంగా పనిచేయాలని నూతనంగా ఎమ్మెల్యే కోటాలో ఎన్నికైన ఎమ్మెల్సీలను నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ కోరారు. ఈ సందర్భంగా నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఎమ్మెల్సీలుగా ఎస్సీ, బీసీ, మహిళ, విద్యావంతుల సమ్మేళనంగా చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామన్నారు. వెన్నెముక లాంటి బిసి,ఎస్సీ ఎస్టీ, మైనారిటీ లకు సముచిత స్థానం కల్పించడంలో తెలుగుదేశం పార్టీ ఎప్పుడు ముందుంటుందని మరోసారి రుజువైందని చంద్రబాబు సాహసోపేతమైన నిర్ణయాలతో అభివృద్ధి కార్యక్రమాల్లో అందరిని భాగస్వామ్యం చేస్తున్నారని అన్ని వర్గాలను ప్రోత్సహిస్తూ విద్యావంతులు, యువతకు పార్టీ సముచిత అవకాశాలు కల్పించిందన్నారు . పార్టీ ఆవిర్భావం నుంచి యువత, విద్యావంతులు, వివిధ వృత్తులలో ఉన్నవారికి, మహిళలు, గ్రాడ్యుయేట్లకు పెద్దపీట వేసిన ఎన్టీఆర్ విధానాన్ని చంద్రబాబు కొనసాగిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ దాష్టికాలను ఎదిరించిన ప్రతిభా భారతి కుమార్తె, జస్టిస్ పుల్లయ్య మనుమరాలు గ్రీష్మ పెద్దల సభలో సమర్థవంతంగా తన వాని వినిపించాలని కోరుకుంటూ గ్రీష్మ కు నా అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. అలాగే పార్టీ పదవి ద్వారానే నెల్లూరు జిల్లాలో అందరిని సమన్వయం చేసి రైతాంగ సమస్యలపై సమర్థవంతంగా పనిచేసిన బీదా రవిచంద్ర యాదవ్ పార్టీ ఇచ్చిన అవకాశంతో మరింత సమర్థవంతంగా పనిచేయాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే చంద్రబాబు జైలులో ఉన్నప్పుడు న్యాయవాదులతో మాట్లాడడమే కాకుండా పార్టీ అధినేతకు పార్టీ కార్యకర్తలకు అనుసంధానకర్తగా వ్యవహరించి నేడు ఎమ్మెల్సీగా అవకాశం దక్కించుకున్న బీటీ నాయుడు కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కన్ను కోల్పోయిన బాధితుడుని పరామర్శించిన ఎన్ఎండి ఫిరోజ్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 10: ఐసీసీ 2025 ఛాంపియన్షిప్ ట్రోఫీ లో భారత జట్టుక్రికెట్ విజయం సాధించడంతో సంబరాల్లో అకాతాయిలు శృతి మించి బాణాసంచా కాల్చడంతో నంద్యాల వాసి ఎడమ కన్ను కోల్పోవడంతో బాధితుడిని సంజీవనగర్ గేట్ దగ్గర గల శ్రీ బాలాజీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కి చేరుకొని బాధితుడిని పరామర్శించిన నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ఈ సందర్భంగా బాధ్యత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఛాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు విజయం సాధించడంతో ఆదివారం సాయంత్రం నంద్యాలలో యువకులు సంబరాలు జరుపుకున్నారు. అయితే, కొందరు అకతాయిలు మద్యం సేవించి విచ్చలవిడిగా బాణాసంచా కాల్చడం తీవ్ర పరిణామాలకు దారి తీసిందన్నారు. నంద్యాల పట్టణంలోని జగజ్జనని నగర్కు చెందిన చిరు పండ్ల వ్యాపారి మాబాషా, తన పనులు ముగించుకుని ఇంటికి వెళ్లే సమయంలో శ్రీనివాస్ సెంటర్ ట్రాఫిక్ సిగ్నల్ వద్ద నిలిచిన సమయంలో, కొంతమంది అకతాయిలు కాల్చిన బాణాసంచా నేరుగా అతని కంటిపై పడింది. ఈ ఘటనలో ఆయన ఎడమ కన్నుకు తీవ్ర గాయం కాగా, స్థానికులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు అన్నారు. ఈ ఘటన తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ఆసుపత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించారు. బాలాజీ నర్సింగ్ హోమ్లో వైద్యులు అత్యవసర చికిత్స అందించి, గాయం తీవ్రతను పరిశీలించిన తర్వాత, బాధితుడి ఎడమ కన్నును పూర్తిగా తొలగించడం జరిగిందన్నారు. ఈ సంఘటన ఎంతో బాధాకరమని ఒకరి నిర్లక్ష్యం వల్ల మరొకరి కన్ను కోల్పోవడం చాలా బాధాకరమని అన్నారు. ఆ బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ గారు తెలియజేశారు.

# పార్టీకోసం కష్టపడి పనిచేసిన నాయకులకు సముచిత స్థానం..!

**-సోము వీర్రాజు ఎం.ఎల్. సి.నియామకం పై హర్షం వ్యక్తం చేసిన నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 10: భారతీయ జనతా పార్టీని నమ్ముకొని కష్టపడి పనిచేసిన నాయకులకు అధిష్ఠానం సముచిత స్థానం కల్పిస్తుందని నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మదు పేర్కొన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా అయిదు ఎం.ఎల్. సి స్థానాల్లో బిజెపి పార్టీ తరుపున సోము వీర్రాజు కు ఎం.ఎల్. సి.గా నియామకంపై నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీని నమ్ముకొని పనిచేసిన వారికి అధిష్ఠానం తగిన గుర్తింపు ఇస్తుందని అన్నారు.రాష్ట్రంలో ఖాళీ అవుతున్న అయిదు స్థానాల్లో కూటమి ప్రభుత్వం లో మూడు ఎం.ఎల్. సి లు తెలుగుదేశం ,ఒక స్థానం జన సేన,మరో స్థానంలో బిజెపి కె కేటాయించడం జరిగిందన్నారు.బిజెపి పార్టీలో నాయకులు సైతం ఊహించని విధంగా పదవులు అదృష్టంగా వస్తాయని అన్నారు.పార్టీకి అంకిత భావంతో పని చేసిన వారికి తగిన గుర్తింపు వస్తుందని అన్నారు.బిజెపి పార్టీ నిబద్ధతతో కూడుకున్న పార్టీ కావడంతో నాయకులకు పదవుల అందలం ఎక్కుతారని అన్నారు.కొన్నేళ్లుగా పార్టీ కోసం అహర్నిశలు పాటుపడిన సీనియర్ నాయకులు సోము వీర్రాజు కు ఎం.ఎల్.సి.పదవి రావడం హర్శించ దగ్గ విషయం అన్నారు.కార్యకర్తలతో ఆనందాన్ని పంచుకున్నారు.

# ఎన్ఎండి ఫిరోజ్ ను ఘనంగా సన్మానించిన వైయస్సార్ నగర్ నాయకులు.





ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 10: తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ నందమూరి నగర్, వైఎస్సార్ నగర్ ప్రాంతంలో నివసిస్తున్న 20 వేల మంది ప్రజల కొరకు హిందూ, ముస్లిం, క్రిస్టియన్ సమాజానికి కేటాయించిన స్మశాన వాటిక స్థలాన్ని సర్వే చేయించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిన ఎన్ఎండి ఫిరోజ్ ను ఘనంగా వార్డు ఇంచార్జ్ దేరెడ్డి శివనాగిరెడ్డి ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా హిందూ, ముస్లిం, క్రిస్టియన్ సమాజ ప్రతినిధులు, మత పెద్దలు, స్థానిక నాయకులు కలిసి ఎన్ఎండి ఫిరోజ్ సేవలను ప్రశంసిస్తూ శాలువా కప్పి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారమే నా



లక్ష్యం. నందమూరి నగర్, వైఎస్సార్ నగర్ ప్రాంతం పూర్తిగా అభివృద్ధి చెందేలా మంత్రి ఎన్ఎండి ఫరూక్ నాయకత్వంలో మరిన్ని కార్యక్రమాలు చేపడతాం. ప్రజల కోసం నిరంతరం పనిచేయడం నా బాధ్యతనని ఈ సందర్భంగా తెలియజేశారు. గత వైసీపీ ప్రభుత్వం ఈ ప్రాంత అభివృద్ధికి ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వలేదని, తాను అధికారులతో చర్చించి స్మశాన వాటిక స్థలాన్ని సర్వే చేయించడంతో పాటు, తగిన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపి రాబోయే రోజుల్లో రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ దృష్టికి తీసుకొచ్చి హిందూ ముస్లిం క్రిస్టియన్ సమాజనికి చెందిన మూడు స్మశాన వాటికలను ఘనంగా అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా వారికి హామీనిచ్చారు. నంద్యాలలో సమాజ సమగ్రతకు, మత సామరస్యానికి నిదర్శనంగా నిలిచిందని వారు అభిప్రాయపడ్డారు. ఇలా 3 ప్రధాన మతాలకు చెందిన నాయకులు ఇలా కలిసి ఉండటం సమాజ సమగ్రతకు, మత సామరస్యానికి నిదర్శనంగా నిలిచిందని వారు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల ప్రతినిధులు, మస్జిద్ ఇమాములు, చర్చి పాస్టర్లు, వైయస్సార్ నగర్ తెలుగుదేశం పార్టీ నాయకులు , టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సుంకులమ్మ పరమేశ్వరి దేవస్థానం జాతరలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎన్ఎండి ఫిరోజ్.







ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 10:
నంద్యాల పట్టణ శివారులోని 38 వార్డు వైయస్సార్ నగర్ నందు గల సుంకుల పరమేశ్వరి దేవస్థానంలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే జాతర కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుడుగజంగం సోదరులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. జాతర సందర్భంగా బుడుగజంగం కులస్థుల ఆరాధ్య దైవం సుంకులమ్మ పరమేశ్వరి దేవస్థానం నందు ప్రత్యేక పూజ, లు నిర్వహించారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ.. బుడుగజంగం సోదరులకు సుంకులమ్మ జాతర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బుడుగజంగం సంఘ నాయకులు తమ కుల సమస్యలను ఎన్ఎండి ఫిరోజ్ దృష్టికి తీసుకురావడంతో, ఆయన వాటిని సానుకూలంగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో 38వ వార్డు టిడిపి నాయకులు దేరెడ్డి శివనాగిరెడ్డి, తాటికొండ బుగ్గ రాముడు , మరాఠీ సూరి, కామిని మల్లికార్జున, ఉప్పరి సురేష్ కుమార్ , బద్రిశెట్టి రవి, ఇసుక చాంద్, భాస్కర్ , కాజా, మహేష్ మరియు బుడగ జంగం సంఘం నాయకులు సభ్యులు వైఎస్ఆర్ నగర్ ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం..!


**-మైనార్టీల సంక్షేమానికి రూ. 2921 కోట్లు, న్యాయశాఖ కు రూ. 1222 కోట్లు నిధులకు ఆమోదం.**

**-హైకోర్టు బెంచ్ ని కర్నూలులో ఏర్పాటు చేయబోతున్నాం.**

**-పైసా విదల్చని గత ప్రభుత్వం తీరు పై సుతిమెత్తగా ఎత్తిపొడిచిన మంత్రి ఫరూక్.**

**-దిలీప్ కుమార్ తో పోల్చిన డిప్యూటీ స్పీకర్ ఆర్ఆర్ఆర్.**

**-శాసనసభలో నవ్వులే నవ్వులు.**



ఆంధ్ర ప్రగతి అమరావతి మార్చి 10:
రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశాలలో బడ్జెట్ పై జరిగిన చర్చలో మంత్రి ఫరూక్ మాట్లాడారు. దేశంలోని ఇతర రాష్ట్రాల కంటే ఎక్కువగా మైనార్టీల సంక్షేమానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలం నుంచే టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు భారీ ఎత్తున నిధులను కేటాయించడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. పాతికేళ్ల కిందటే తాను పురపాలక శాఖ, మైనారిటీ మంత్రిగా ఉన్న సమయంలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో చేపట్టిన ఎన్నో మైనారిటీ సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని అన్నారు. అప్పట్లో పెళ్లి కానుక పథకాన్ని, హైదరాబాదులో నిర్మించిన హజ్ హౌస్ ను మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్ లాంటి రాష్ట్రాల నుంచి ప్రభుత్వ ప్రతినిధులు వచ్చి స్టడీ చేసి వెళ్లి అక్కడి రాష్ట్రాలలో అమలు చేశారని మంత్రి వెల్లడించారు. మైనార్టీల సంక్షేమానికి దివంగత సీఎం ఎన్టీ రామారావు చేపట్టిన సంస్కరణలు, సీఎం చంద్రబాబు నేతృత్వంలో చేపట్టిన సంక్షేమ పథకాలు మైనారిటీల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని అన్నారు. గత ఏడాది బడ్జెట్ కంటే ప్రస్తుత ఏడాది బడ్జెట్లో మైనార్టీల సంక్షేమం కోసం 24 శాతం అదనంగా నిధుల కేటాయింపు చేస్తూ నిధులు ను పెంచడం జరిగిందని మంత్రి ఫరూక్ సభలో వెల్లడించారు. 2025-2026 బడ్జెట్లో మైనార్టీల సంక్షేమానికి రూ. 5434 కోట్లు బడ్జెట్ పెట్టడం జరిగిందని, ఇందులో సబ్ ప్లాన్ నిధులను మినహాయించి మిగిలిన రూ. 2512 కోట్ల నిధులను మంజూరు చేస్తూ సభ ఆమోదించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా షాది ఖానాల నిర్మాణం, ఖబరస్థాన్ ల కోసం, ఇతరత్రా పనుల కోసం ఆయా నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్యేలు వినతులు ఇస్తున్నారని వాటన్నింటినీ ప్రణాళిక బద్ధంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నామని, అన్యాక్రాంతం కాకుండా వక్ఫ్ ఆస్తులను ఏ విధంగా ఉపయోగించుకోవాలో సీఎం చంద్రబాబు తో ప్రత్యేకంగా చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. గతంలో హిందూజా సంస్థకు 1000 ఎకరాలు, సింహాద్రి ప్రాజెక్టుకు 1000 ఎకరాలు కేటాయించి, ఆ వచ్చిన డబ్బుతో హైదరాబాదులో హజ్ హౌస్ నిర్మించడం జరిగిందన్నారు. తెలంగాణ నుంచి దాదాపు 60, 70 కోట్లు ఏపీకి రావాల్సి ఉందని అన్నారు. మైనారిటీలలో ఎక్కువగా పేద బలహీన వర్గాలు ఎక్కువగా ఉన్నారని వారి స్వయం ఉపాధికి అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తూ రాయితీపై రుణాలు అందజేసేందుకు నిర్ణయించడం జరిగిందన్నారు.ముక్కుసూటిగా, నిర్మొహమాటంగా, ఉన్నది ఉన్నట్లుగా ఎంత మేరకు మాట్లాడాలో అంతే మాట్లాడే వ్యక్తిగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మరోసారి హుందాతనంతో కూడిన సీనియారిటీని శాసనసభలో ప్రదర్శించడం కొంతసేపు సభ్యులందరి ముఖాల్లో చిరునవ్వులు చోటుచేసుకున్నాయి. గత ప్రభుత్వ తీరును మంత్రి ఫరూక్ సుతిమెత్తగా ఎండగట్టిన తీరు సభ్యులను విశేషంగా ఆకర్షించింది. గుంటూరులో చర్చి నిర్మాణం కోసం టిడిపి ప్రభుత్వం రూ. 16 కోట్లు ఇస్తే, తాను క్రిస్టియన్ అని చెప్పుకుంటున్న జగన్ ఒక్క పైసా కూడా క్రిస్టియన్ మైనారిటీల సంక్షేమానికి ఉద్దేశించిన నిర్మాణానికి ఇవ్వలేదని మంత్రి ఎత్తిపొడిచారు. రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమానికి గత ప్రభుత్వం నిధులు కేటాయించలేదని అన్నారు. కర్నూలు జిల్లాలో ఓర్వకల్లు విమానాశ్రయం సమీపంలో టిడిపి ప్రభుత్వం 100 ఎకరాలు ఉర్దూ యూనివర్సిటీకి కేటాయిస్తే, ఒక్క రూపాయి కూడా గత ప్రభుత్వం ఉర్దూ యూనివర్సిటీకి ఇవ్వలేదని విమర్శించారు. లక్నో లో ఉర్దూ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని అప్పట్లో మాజీ ప్రధాని వాజపేయి ప్రయత్నం చేస్తే పట్టుబట్టి హైదరాబాదులో ఉర్దూ యూనివర్సిటీ ఏర్పాటయ్యేలాగా సాధించిన వ్యక్తి సీఎం చంద్రబాబు అని, ఇది చంద్రబాబు ఘనత అని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. కడపలో హజ్ హౌస్ కు రూ. 25 కోట్లు టిడిపి ప్రభుత్వం ఇస్తే ముఖ్యమంత్రి హోదాలో, ముఖ్యమంత్రి సొంత జిల్లాలో ఆ నిర్మాణాన్ని పూర్తి చేయకపోవడం జగన్ ప్రభుత్వ నిర్లక్ష్య తీరుకు ప్రత్యక్ష నిదర్శనమని, సీఎం గా బాధ్యత కూడా జగన్ కు గుర్తు లేకపోవడం ఏమిటని అన్నారు .కర్నూల్ లో న్యాయ రాజధాని చేస్తామంటూ గత ప్రభుత్వం రాయలసీమ వాసులను మభ్య పెట్టిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో భాగంగా కర్నూల్ లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయబోతున్నట్లు సభ్యుల హర్షధ్వానాల మధ్య మంత్రి ఫరూక్ ప్రకటించారు. మైనార్టీల సంక్షేమానికి రూ. 2921 కోట్లు, న్యాయశాఖకు రూ. 1222 కోట్లు నిధులు మంజూరు చేస్తూ సభ ఆమోదించాలని సభా దీక్ష స్థానంలో ఉన్న డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజును మంత్రి ఫరూక్ కోరారు. మంత్రి ఫరూక్ ప్రసంగంపై డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ చేసిన ప్రసంగం సభలో నవ్వులు పూయించింది. "శివాజీ గణేషన్ లాగా అరుపులు కేకలు లేకుండా.. దిలీప్ కుమార్ లాగా సెటిల్ గా మీరు తిట్టిన విధానం ఎంత మృదు మధురంగా ఉందంటే.. ఇదే గుచ్చుకుంటుంది. అరుపులు కేకలు గుచ్చుకోవు.. మీరు చక్కగా మందహాసంతో మందలించారు.చాలామంది ఈ స్టైల్ ని ఫాలో అయితే పెద్ద పెద్ద కేకలు లేకుండా అక్కడున్న జగన్ కి.. ఇంకా ఎక్కడో వినపడేలాగా కేకలు లేకుండా మృదు మధురంగా మాట్లాడిన ఫరూక్ ని ఫాలో అవ్వాలి. చాలా సుతిమెత్తగా చక్కగా మాట్లాడిన మీకు ప్రత్యేక ధన్యవాదాలు" అంటూ మంత్రి ఫరూక్ ను ఉద్దేశించి డిప్యూటీ స్పీకర్ నోట నుంచి జాలువారిన మాటలు సభలో నవ్వులే నవ్వుల వాతావరణం ప్రత్యేక ఆకర్షన గా నిలిచింది.

# హజరత్ ఖాజా జమాల్ బాషా, డిఎస్ హాజీ మహమ్మద్ అండ్ సన్స్ వారి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు.

**-పాల్గొన్న టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 10:
నంద్యాల పట్టణం మెయిన్ బజార్లోని హజరత్ ఖాజా జమాల్ బాషా సాహెబ్ ఆశీస్సులతో జమాల్ బాషా దర్గా ఎదురుగా ఆదివారం సాయంత్రం డిఎస్ హాజీ మహమ్మద్ అండ్ సన్స్ వారి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, పట్టణ టిడిపి అధ్యక్షులు మనియార్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ఫిరోజ్, ఇషాక్ బాషాలు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం అభినందనీయమని, డీఎస్ రసూల్ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ప్రతి సంవత్సరం ఆనవాయితీగా వస్తుందన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసం ఉండే ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం పుణ్యకార్యమన్నారు. డిఎస్ రసూల్ మాట్లాడుతూ ముస్లిం సోదరులకు ప్రతి సంవత్సరం తమ ట్రస్టు తరుపున ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నామని ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులకు వ్యాపారస్తులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బులియన్ మర్చంట్ అసోసియేషన్ నాయకులు గంగిశెట్టి విజయకుమార్, మౌలానా అబ్దుల్ హాది, మౌలానా అబ్దుల్ సలాం, ఇద్రిస్ మౌలానా, కౌన్సిలర్ సమద్, షేక్షా, యూనుస్, షేక్ సద్దాం, ఉమర్, పర్వేజ్,ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలు మహా ధర్నాను జయప్రదం చేయండి.



ఆంధ్ర ప్రగతి మహానంది మార్చి 10:
వ్యవసాయ కార్మికుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి, మార్చి 12 తేదీన విజయవాడలో మహా ధర్నా చేపడుతున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నరసింహా నాయక్, మండల అధ్యక్షుడు కోటకొండ భాష అన్నారు. సోమవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల దగ్గరికి వెళ్లి కూలీలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వంద రోజులు ఉపాధి పని పూర్తి చేసుకున్న గ్రామీణ పేదలకు, అదనంగా పని దినాలు, ప్లే స్లిప్పులు, పెండింగ్ వేతనాలు, వలస కార్మికులకు ఉచితంగా రవాణా సౌకర్యం, బియ్యం గ్యాస్ బండ అందించాలన్నారు. ఉపాధి పనులకు వెళ్లి, వలసల కెళ్ళి మరణించిన కార్మికులకు రూ.25 లక్షలు ఎక్స్గ్రేషియా, భూమి లేని నిరుపేదలకు రెండు ఎకరాల భూమి, ఇంటి స్థలాలు మూడు సెంట్లు, ప్రభుత్వం ఇచ్చే గృహాలకి ఆరు లక్షలు ఇవ్వాలన్నారు. ప్రతి దళిత గ్రామానికి స్మశాన స్థలం ఏర్పాటు చేయాలన్నారు. హక్కుల సాధన కోసం పేదలంతా ఐక్యంగ పోరాడాల్సిన అవసరం ఏర్పడిందని, డిమాండ్ల సాధన కోసం మార్చి 12వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు విజయవాడ మహాధర్నాలో, జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామం నుండి ఉపాధి కూలీలు పేదలు పెద్ద ఎత్తున పాల్గొని, జయప్రదం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మద్దిలేటి, ఉపాధి కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టుకొని నిలువ చేయండి

**వీడియో కాన్ఫరెన్స్ లో కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్. పాటిల్.**



**కర్నూలు ,మార్చి10ఆంధ్ర ప్రగతి :**
కర్నూలు ప్రతి వర్షపు బొట్టును ఒడిసి పట్టుకొని వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్ పాటిల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు.సోమవారం మధ్యాహ్నం న్యూఢిల్లీ నుండి జలశక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించి ప్రతి ఒక్కరూ నీటిని ఒడిసి పట్టుకొని సద్వినియోగం చేసుకొనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దేశంలోని కొన్ని ప్రాంతాల కలెక్టర్ల పనితీరును వీడియో కాన్ఫరెన్స్ ద్వారా క్రొత్తగా ఏమి చేస్తున్నారు తెలుసుకుని సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. వారు చేసిన వాటిని ఇతర ప్రాంతాల్లో కూడా అమలు చేసే విధంగా చర్యలు ఉండాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ నిధులు , పారిశ్రామికవేత్తల ఆర్థిక సహాయం మరియు సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా నీటి సంరక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు." కర్మభూమి , మాతృభూమి కే లియే కుచ్ కర్నా హై " అన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కోరిక మేరకు జిల్లా కలెక్టర్లు చొరవ తీసుకొని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులతో మాట్లాడుతూ%ా% మీ మీ పరిధిలో జరుగుతున్న జల్ సంచై , జన్ భాగిదారి పనులు చేయవలసిందిగా ఆదేశించారు. జరుగుతున్న పనుల వివరాలు మరియు జరిగిన పనుల వివరాలు యాప్ లో అప్లోడ్ చేయవలసిందిగా ఆదేశించారు.ఈ సందర్భంగా పిడి డ్వామా కు %ా% ఫారం పాండ్స్ , డగౌట్ పాండ్స్ , చెక్ డామ్ లు, అమృత సరోవర్, పర్కులేషన్ ట్యాంకులు, తదితర పనుల వివరాల నివేదిక కలెక్టర్ కు అందచేయవలసిందిగా ఆదేశించారు.ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ ని%ా% బోర్వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్స్ , కమ్యూనిటీ సోక్ పిట్ తదితర పనుల వివరాల నివేదిక కలెక్టర్ కు అందచేయవలసిందిగా ఆదేశించారు.ఎస్సీ ఇరిగేషన్ ను%ా% చెరువులు , మైనర్ డామ్ ల పునరుద్ధరణకు చేపడుతున్న పనుల తదితర వివరాల నివేదిక కలెక్టర్ కు అందచేయవలసిందిగా ఆదేశించారు.కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి , ఆర్డబ్లుఎస్ ఎస్ ఈ నాగేశ్వర రావు , పి. డి. డ్వామా వెంకటరమణయ్య ,ఇరిగేషన్ ఎస్ఈ ద్వా రకనాథ్ రెడ్డి, డి డి. గ్రౌండ్ వాటర్ శ్రీనివాసా రావు పాల్గొన్నారు.

# చెంచుగూడెం ప్రజలకు ఆధార్ మరియు రేషన్ కార్డులు ఇవ్వాలి.




ఆంధ్ర ప్రగతి రుద్రవరం మార్చి 10:
రుద్రవరం మండలం అంకాలమ్మ చెంచుగూడెం లోని గిరిజనులకు ఆధార్ మరియు రేషన్ కార్డులు ఇవ్వాలని కోరుతూ కొమరం భీం చెంచు గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం కలెక్టర్ రాజకుమారికు వినతిపత్రం ఇచ్చి, ఉమ్మడి జిల్లా నాయకుడు ఆశీర్వాదం మాట్లాడుతూ.. రుద్రవరం మండలం పరిధిలో అంకాలమ్మ గూడెంలో 29 కుటుంబాలు జీవిస్తున్నాయని చెప్పారు. రేషన్ కార్డు ఆధార్ కార్డు పత్రాలు ఉన్నప్పటికీ చెంచులుగా ఇప్పటికీ గుర్తింపులో లేరని చప్పారు.స్పందించిన కలెక్టర్ శ్రీశైలం ఐటీడీఏ పిఓతో మాట్లాడుతూ త్వరలో వారిని గవర్నర్ బాడీ ఏర్పాటు చేసి చెంచులుగా గుర్తింప చేసేట్లుగా చూడాలని, కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని, మీ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పడం జరిగింది. సుండిపెంట గ్రామంలో ప్రజలు మంచినీటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, 15 రోజులకోసారి నీళు వస్తున్నాయని చెప్పారు. ఆర్ డబ్ల్యు అధికారుల తో బోర్లని మరమ్మతులు చేయించాలని, మంచినీటి సమస్యలేకుండా చూడాలని, మీరు దగ్గరుండిపరిశోధన చేయాలని ఆర్ ధబ్ల్యు అధికారులకు చెప్పడం జరిగింది. కలెక్టర్ ను కలిసిన వారిలో కొమరం భీం ఆదివాసి గిరిజన సంఘం నాయకురాలు రమణమ్మ , అచ్చమ్మ, పవన్ కళ్యాణ్, నాగరాజు, పుల్లమ్మ, దేవి, పద్మావతి, సుంకమ్మ, లింగమ్మ, చెంచు గిరిజన మహిళలు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బి. నరసింహ ఒపిడిఆర్ జాతీయ ఉపాధ్యక్షుడు పాల్గొని ఆది వాశీ గిరిజనుల డిమాండ్ కు తన మద్దతు ప్రకటించారు.

# సావిత్రిబాయి పూలే పోరాట స్ఫూర్తితో అణచివేత, అసమానతలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి...



**కర్నూలు ,మార్చి10ఆంధ్ర ప్రగతి :**
కట్టుబాట్లు,సంస్కృతి, సాంప్రదాయాలు పేరుతో మహిళల అణచివేతకు వ్యతిరేకంగా ప్రాణాలను ఫణంగా పెట్టి మహిళల అభ్యున్నతికి పోరాడిన భారతీయ సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే జీవితం నేటి తరాలకు ఆదర్శం కావాలని ఏపీ మహిళా సమాఖ్య (%NFIW% ) కర్నూలు జిల్లా అధ్యక్షురాలు గిడ్డమ్మ నగర కార్యదర్శి భారతి కొనియాడారు సామాజిక ఉద్యమ కారిణి భారతదేశ మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు , మొట్టమొదటి కవియత్రి సావిత్రి బాయి పూలే 128 వ వర్ధంతి సందర్భంగా సోమవారం సిఆర్ భవన్ నందు ( సిపిఐ ఆఫీస్ ) నందు ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య కర్నూలు నగర సమితి ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి నగర నాగేంద్రమ్మ అధ్యక్షత జరిగింది ఈసందర్భంగా గిడ్డమ్మ, భారతీ మాట్లాడుతూ కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి,పురుషాధిక్య ధోరణులకు వ్యతిరేకంగా మహిళల హక్కుల సాధనకు,నూతన వ్యవస్థ కోసం పోరాడిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రి బాయి పూలే అన్నారు. ఆధునిక విద్య ద్వారానే సమాజం బాగుంటుందని భావించి తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి 1848 లోనే పూణేలో మొట్ట మొదటిగా బాలికల పాఠశాల ప్రారంభించి మహిళా విద్యకు పూనుకున్నారన్నారు. శూద్రులు, అస్పృశ్యులు, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేసిన పూలే దంపతులు ఉద్యమ స్ఫూర్తితో సామాజిక అసమానతలు, అణచివేతకు వ్యతిరేకంగా ఉద్యమించాలని కోరారు. నేడు దేశంలో ఉన్న పాలకులు సనాతన ధర్మం పేరుతో మహిళలను వంటింటికే పరిమితం చేయడానికి ప్రయత్నిస్తున్నారని వాటిని తిప్పి కొట్టడానికి మహిళలంతా కలిసికట్టుగా సావిత్రిబాయి పూలే గారి ఉద్యమ స్ఫూర్తితో చట్టసభల్లో 33% రిజర్వేషన్ కోసం ఉద్యమించాలని అప్పుడే వారి త్యాగాలకి నిజమైన నివాళి వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నగర నాయకురాలు వెంకటేశ్వరమ్మ, సులోచనమ్మ, ఆదిలక్ష్మి, చంద్రకళ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే మహిళలకు ఆదర్శం.

**-అణగారిన వర్గాల ఆశాజ్యోతి సావిత్రిబాయి పూలే.**

**-ఏపీ మోడల్ స్కూల్ లో బత్తిని ప్రతాప్ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే 128 వర్ధంతి వేడుకలు.**




**ఆంధ్ర ప్రగతి పాణ్యం మార్చి 10:**సావిత్రి బా పూలే 128వ వర్ధంతి వేడుకలు పాణ్యం మండలం ఆదర్శ పాఠశాలలో ఆధ్వర్యంలో భారతి మేడం వారి బృందం, అధ్యాపకులు ఘనంగా నిర్వహించి,సావిత్రి బాయి, పూలే భాపూజీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా బత్తిని ప్రతాప్ మాట్లాడుతూ... సమాజ దర్శనీకురాలు తాడిత. పీడత ప్రజల అభ్యున్నతి కోసం మహిళ హక్కులని తొలిసారిగా నిన దించిన సావిత్రి పూలే 1873లో తన భర్త పూలేతో కలిసి సత్యశోధ సమాజ్. ను స్థాపించిన బాల్య వివాహాలకు. మూఢనమ్మకాలకు సతీసహగమనానికి వ్యతిరేకంగా వితంతుల పునర్వి వాహల కోసం అసమాన బ్రాహ్మణిజ వ్యవస్థకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమం నడిపారని కొనియాడారు. 1848 నుంచి కేవలం నాలుగు సంవత్సరాల లోనే గ్రామీణ ప్రాంతాలలో 20 పాఠశాలలు ప్రారంభించి ఉచిత విద్య అందించారని, దేశంలోనే మొట్టమొదటి విద్య ఉపాధ్యాయ ప్రారంభించి ఆమె గుర్తింపు పొందారన్నారు.తరువాత వైస్ ప్రిన్సిపాల్ భారతి మేడం మాట్లాడుతూ దళితుల స్త్రీల విద్యావాప్తికి కృషి ప్రారంభించే నాటికి ఆమె వయసు కేవలం కొద్దీ సంవత్సరాలు ఆదంపతులిద్దరూ జీవిత కాలంలో మొత్తం 52 పాఠశాలలు ప్రారంభించారు. మానవ హక్కుల. ఇతర సామాజిక సమస్యలు పరిష్కారం గురించి స్త్రీలను చైతన్య పరచడానికి సావిత్రిబాయి 1852లో మహిళా సేవ మండల్ అనే మహిళా సంఘాన్ని కూడా స్థాపించారన్నారు. ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ వీరేష్, వెంకటేష్, చంద్రకళ, అశ్విని తదితరులు మేడం వారు , మరియు, మాజీ సిపిఎం లీడర్ కేజే శ్రీనివాసరావు, సీఐటీయూ నాగరాజు , రైతు నాయకుడు దేవరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ స్థానాల్లో పలువురికి నిరాశ

**ఉన్న మూడు సీట్లలో కొందరికే చాన్స్ -పార్టీ నిర్ణయమే శిరోధార్యమన్న బుద్దా, వర్మలు**






విజయవాడ,మార్చి10ఆంధ్ర ప్రగతి : ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి టిక్కెట్లు ఆశించి భంగపడ్డ టిడిపి నేతలు నిర్వేదం ప్రకటించారు. పొతతులకు తోడు ఉన్న మూడు సీట్లలో సర్దుబాట్ కారణంగా తమకు సీటు దక్కలేదని ప్రకటించారు. బుద్దా వెంకన్న, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎన్వఇఎస్ వర్మలు తమకు టిక్కెట్లు దక్కకపోవడంతో ఆవేదన చెందినా, అంతిమ నిర్ణయం పార్టీ అధినేతదేనని అన్నారు. పొత్తులో పోగా మిగిన మూడు ఎమ్మెల్సీలకు అభ్యర్థులను తెలుగుదేశం పార్టీ ప్రకటించింది.. ఐదు స్థానాలను ఎన్నికలు జరగనుండగా.. జనసేన, బీజేపీకి తలో సీటు కేటాయించి.. మిగతా మూడు స్థానాలకు కావలి గ్రీష్మ.. బీద రవిచంద్ర.. బీటీ నాయుడు పేర్లను ఖరారు చేశారు . ఇప్పటికే జనసేన అభ్యర్థిగా నాగబాబు నామినేషన్ దాఖలు చేయగా.. సోము వీర్రాజు పేరును సోమవారం ఖరారు చేసింది బీజేపీ.. అయితే, గత ఎన్నికల్లో ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీకి సిద్ధమైన బుద్దా వెంకన్నకు సర్దుబాట్లలో భాగంగా సీటు దక్కలేదు.. కానీ, ఈ సారి ఎమ్మెల్సీ సీటు వస్తుందనే నమ్మకంతో ఉన్న ఆయనకు అది సాధ్యం కాలేదు.. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ తనకు రాకపోవటంపై మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.చంద్రబాబు నాయుడు నాకు దేవుడు.. నేను ఆయన భక్తుడిని అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు బుద్దా వెంకన్న.. దేవుడు కూడా అప్పుడప్పుడు పరీక్ష పెడతాడు.. కానీ, నాకు పదవి వచ్చినా.. రాకపోయినా.. అంకిత భావంతో పనిచేస్తాను అని స్పష్టం చేశారు.. రాజకీయాల్లో పదవి అనేది ఒక క్రీడగా అభివర్ణించిన ఆయన.. ఒక్కోసారి పదవి వస్తుంది.. ఒక్కోసారి రాదు.. ఏ సందర్భంలో నైనా నేను ఒకేలా ఉంటాను అని పేర్కొన్నారు.. నాకు పదవి రాకపోయినా బాధ పడను అని వ్యాఖ్యానించారు.. అనేక ఈక్వేషన్స్ తో ఎమ్మెల్సీల ఎన్నిక జరిగిందన్నారు.. కొత్త ఎమ్మెల్సీలకు శుభాకాంక్షలు తెలిపారు.. ఈ ముగ్గురికి ఎమ్మెల్సీ ఇవ్వటం సరైందే అన్నారు. తెదేపా ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించిన నేపథ్యంలో కార్యకర్తలతో పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, ఆ పార్టీ నేత ఎస్వీఎస్ఎన్ వర్మ సమావేశమయ్యారు. ఎమ్మెల్సీ పదవి దక్కకపోవడంపై ఆయన మాట్లాడారు. 'రాజకీయాల్లో కొన్ని ఇబ్బందులు ఉంటాయి. నియోజకవర్గ స్థాయిలోనే పదవులు విభజించాలంటే మదనపడతాం. అలాంటిది రాష్ట్రవ్యాప్తంగా పదవులు ఇవ్వాలంటే అనేక ఇబ్బందులు ఉంటాయి. ఆ పరిస్థితులను అర్థం చేసుకుంటాం. తెదేపా అధినేత, సీఎం చంద్రబాబుతో 23 ఏళ్ల ప్రయాణంలో ఎన్నో సమస్యలపై పనిచేశాం. చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఆదేశాలకు నాతో పాటు నా కుటుంబం, పిఠాపురం నియోజకవర్గ తెదేపా కార్యకర్తలు కట్టుబడి ఉంటారు. పార్టీ కార్యకర్తల కష్టాల్లో తోడుగా ఉంటాం' అని వర్మ తెలిపారు.

# మరికొన్నేళ్ల పాటు వన్డేలు ఆడతా

## మా గురించి దుష్ప్రచారం చేయొద్దు -టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ అనంతరం టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటిస్తాడని సోషల్ మీడియాలో విపరీతంగా ప్రచారం జరుగుతోంది. కీలకమైన మ్యాచ్ లో కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సొంతం చేసుకున్న రోహిత్ శర్మ తన కెరీర్ ప్లాన్ పై స్పందించాడు. తాను వన్డే ఫార్మాట్ నుంచి రిటైర్ కావడం లేదని స్పష్టం చేశాడు. తాను రిటైర్ అవుతున్నానంటూ దుష్ప్రచారం చేయవద్దని సైతం రోహిత్ శర్మ సూచించాడు. మరికొన్నేళ్ల పాటు వన్డేలు ఆడతానని చెప్పడంతో 2027 వన్డే వరల్డ్ కప్ నెగ్గడమే రోహిత్ శర్మ బిగ్ టార్గెట్ అని హాట్ టాపిక్ అవుతోంది.మాకు మద్దతు తెలపడానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. దుబాయ్ మాకు హోమ్ గ్రౌండ్ కాదు కానీ ప్రేక్షకుల మద్దతుతో దీన్ని మా హోమ్ గ్రౌండ్‌గా మార్చారు. ఈ విజయం చాలా సంతృప్తినిచ్చింది. మా స్పిన్నర్లపై ఎన్నో చాలా అంచనాలు ఉన్నాయి. అందుకు తగ్గట్లుగా వారు రాణించారు. మంచి బౌలింగ్‌తో టోర్నీకి వచ్చాం. కేఎల్ రాహుల్ స్థిరంగా ఉన్నాడు. నిలకడగా ఆడుతూ ఒత్తిడికి ఎప్పుడూ భయపడలేదు. ఒత్తిడిలో తను సరైన షాట్లను ఎంచుకుంటాడు. బ్యాటర్లు కీలక సమయంలో రాణించి పరుగులు చేశారు.



వరుణ్ చక్రవర్తిలో ఏదో తెలియని మ్యాజిక్ ఉంది. ఇలాంటి పిచ్‌లపై ఆడితే జట్టులో కచ్చితంగా వరుణ్ లాంటి ఆటగాళ్లు ఉండాలని కెప్టెన్ కోరుకుంటాడు. మొదట్లో ఆడకపోయినా, తరువాత అవకాశాలు సద్వినియోగం చేసుకుని వికెట్ల వేట కొనసాగించాడు. మాకు ఎంతో మద్దతు తెలిపిన అభిమానుకు థ్యాంక్స్. వారికి మా అందరి తరఫున కృతజ్ఞతలు. 'గతంలో వరల్డ్ కప్ ముందు అప్పటి కోచ్ రాహుల్ ద్రావిడ్ తో మాట్లాడా. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు సైతం కోచ్ గౌతం గంభీర్ తో నా బ్యాటింగ్ గురించి మాట్లాడాను. భిన్నంగా ట్రై చేయాలని, జట్టు కోసం నా శైలిని మార్చుకుని మొదట్నుంచీ దూకుడుగా ఆడాలని చర్చించా. కొన్ని ప్రయోగాలు చేసినప్పుడు అన్ని ఫలితాలు మనకు అనుకూలంగా రావు. స్వభావాన్ని బట్టి అర్థం చేసుకుని ఆడటం కాకుండా, అటాకింగ్ మోడ్ లోకి వెళ్లాను. జట్టు ప్లాన్ ప్రకారం చాలా వరకు అమలు చేశాం. మాకు బ్యాటింగ్ లో డెప్త్ ఉంది. 5, 6 వికెట్లు తరువాత సైతం జడేజా బ్యాటింగ్ కు వస్తాడు. దాంతో చివర్లో వాళ్లు ఫినిష్ చేస్తారని గట్టిగా నమ్మేవాడ్ని. అందువల్లే చాలా మ్యాచ్ లలో వేగంగా ఆడేందుకు ప్రయత్నించి వికెట్లు సమర్పించుకున్నానని' రోహిత్ శర్మ తెలిపాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో మొదట న్యూజిలాండ్ ను 50 ఓవర్లలో 7 వికెట్లకు 251కే కట్టడి చేసిన భారత్ మరో 6 బంతులు మిగిలుండగానే లక్ష్యాన్ని ఛేదించింది. ఛాంపియన్స్ ట్రోఫీని మూడు సార్లు నెగ్గిన తొలి జట్టుగా చరిత్ర సృష్టించింది. గంగూలీ కెప్టెన్సీలో ఒకసారి, ధోనీ సారథ్యంలో ఒకటి, తాజాగా రోహిత్ శర్మ మూడో కప్ అందించాడు.

## జియో హాట్‌స్టార్.. వ్యూయర్‌షిప్
# రికార్డ్స్ అన్నీ బద్దలు!

దుబాయ్ వేదికగా జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ 2025 థ్రిల్లింగ్ ఫైనల్ లో భారత్ తిరుగులేని విజయం సాధించి విజయకేతనం ఎగురవేసింది. న్యూజిలాండ్ పై 4 వికెట్ల తేడాతో గెలిచి చరిత్ర సృష్టించింది. ఇదే సమయంలో ఈ ఫైనల్ మ్యాచ్ వ్యూవర్‌షిప్ కూడా భారీ రికార్డ్ కూడా సాధించింది. ఈ మ్యాచ్ ను భారీ సంఖ్యలో అభిమానులు వీక్షించారు.మొదట ఈ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 సెమీ ఫైనల్ మ్యాచ్ లో ఆస్ట్రేలియాతో తలపడింది భారత్. అప్పుడు ఈ రసవత్తరమైన పోరును జియో హాట్‌స్టార్‌లో దాదాపు 66 కోట మంది వీక్షించారు. అంతకుముందు ఫిబ్రవరి 23న జరిగిన భారత్ - పాకిస్థాన్ మ్యాచ్ ను 60.2 కోట్ల మంది చూశారు. ఇప్పుడా వ్యూవర్‌షిప్ రికార్డులను బ్రేక్ చేసి సరికొత్త రికార్డ్ సెట్ చేసింది ఫైనల్ మ్యాచ్ వ్యూవర్‌షిప్. మొదట న్యూజిలాండ్ ఇన్నింగ్స్ ఆడేటప్పుడు 39.7 కోట్ల వ్యూస్ నమోదయ్యాయి. ఆ తర్వాత భారత్ ఇన్నింగ్స్ ఆడే సమయంలో ఆ వ్యూవర్స్ సంఖ్య భారీగా పెరిగిపోయాయి. రోహిత్ శర్మ, గిల్ భాగస్వామ్యం నెలకొల్పేటప్పుడు, కోహ్లీ ఔట్ అయ్యే సమయంలో వ్యూవర్‌షిప్ భారీగా ఉన్నట్లు తెలిసింది. మొత్తంగా 90.1 కోట్ల వ్యూస్ వచ్చినట్లు సమాచారం అందింది.ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్లో టీమిండియా 252 పరుగుల లక్ష్యాన్ని 49 ఓవర్లలో ఛేదించి ఘన విజయాన్ని అందుకుంది. 12 ఏళ్ల తర్వాత మళ్లీ ఛాంపియన్స్ ట్రోఫీని దక్కించుకుంది. రోహిత్ శర్మ (83 బంతుల్లో 76బీ 7ఐ4, 3ఐ6) కీలక ఇన్నింగ్స్ ఆడి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు అందుకున్నాడు. కివీస్ ప్లేయర్ రచిన్ రవీంద్ర 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' అవార్డును దక్కించుకున్నాడు.

## మా ఓటమికి కారణం అతనే..: అంగీకరించిన కివీస్ కెప్టెన్



%దుబాయ్: ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ విజేతగా భారత్ నిలిచింది. దాదాపు 12 సంవత్సరాల తర్వాత టీం ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీని ముద్దాడింది. ఆదివారం న్యూజిలాండ్‌తో జరిగిన ఫైనల్‌లో భారత్ విజేతగా నిలిచింది. దీంతో భారతదేశ వ్యాప్తంగా అభిమానులు సంబరాలు జరుపుకుంటున్నారు. అయితే ప్రత్యర్థి న్యూజిలాండ్‌కు మాత్రం ఈ ఓటమి తీవ్ర నిరాశను మిగిల్చింది. టోర్నమెంట్ లీగ్ దశలోనూ, చివరికి ఫైనల్స్‌లోనూ భారత్ చేతిలో ఓటమిపాలైంది కివీస్ జట్టు. అన్ని రంగాల్లోనూ విఫలమై కప్పును చేజార్చుకుంది.అయితే దీనిపై న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ తమ జట్టు ఓటమికి కారణాలను వెల్లడించాడు. తమ ఓటమికి కారణంగా టీం ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మనే అని అతను అన్నాడు. టోర్నమెంట్ మొత్తం ఎన్నో సవాళ్లు ఎదురైన తట్టుకొని నిలబడ్డామని.. కప్పును దాదాపు అందుకోబోయి.. చేజార్చుకున్నామని శాంట్నర్ పేర్కొన్నాడు. ఓ మంచి జట్టు చేతిలో ఓటమిపాలైనట్లు తెలిపాడు. భారత జట్టును వరల్డ్ క్లాస్ బౌలర్లుగా వర్ణించిన శాంట్నర్.. ఇంకో 25 పరుగులు అయినా చేయాల్సిందని అన్నాడు. ఛేజింగ్‌లో రోహిత్ శర్మ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడని.. అతను కివీస్ నుంచి మ్యాచ్‌ను లాగేసుకున్నాడని అంగీకరించాడు.

# ఐపీఎల్‌కు కేంద్రం షాక్..

## పొగాకు, మద్యం అడ్వర్టయిజ్‌మెంట్ల మీద బ్యాన్

చాంపియన్స్ ట్రోఫీ-2025 ఎట్టకేలకు ముగిసింది. 3 వారాల పాటు అందర్నీ అలరించిన మెగా టోర్నీ భారత్-న్యూజిలాండ్ మధ్య జరిగిన సండే ఫైట్‌తో కంప్లీట్ అయింది. దీంతో ఇక అందరి ఫోకస్ క్రమంగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ కొత్త సీజన్ వైపు మళ్లుతోంది. ఇప్పటికే అన్ని జట్లు నయా సీజన్ కోసం ప్రిపరేషన్స్ స్టార్ట్ చేశాయి. ఈ తరుణంలో క్యాష్ రిచ్ లీగ్ నిర్వాహకులకు బడా షాక్ తగిలింది. దాని గురించి మరింతగా తెలుసుకుందాం..ఐపీఎల్‌కు బిగ్ షాక్ ఇచ్చింది కేంద్ర ప్రభుత్వం. క్యాష్ రిచ్ లీగ్ మ్యాచుల ప్రసారం సమయంలో వచ్చే పొగాకు, మద్యం అడ్వర్టయిజ్‌మెంట్ల మీద బ్యాన్ విధించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు ఐపీఎల్ చైర్‌పర్సన్‌కు లేఖ రాసింది కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ. సరోగసీ యాడ్స్‌ను కూడా టెలికాస్ట్ చేయొద్దని ఐపీఎల్ చైర్మన్ అరుణ్ సింగ్ ధుమాల్‌కు రాసిన లేఖలో హెల్త్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ అతుల్ గోయల్ స్పష్టం చేశారు.బీసీసీఐ నిర్వహించే టోర్నమెంట్లు, బోర్డుకు సంబంధించిన స్పోర్ట్స్ ఫెసిలిటీ సెంటర్లలో టొబాకో, ఆల్కహాల్, సరోగసీకి సంబంధించిన యాడ్స్‌ను ప్రదర్శించొద్దని కేంద్రం పేర్కొంది. ఐపీఎల్‌లో పాల్గొనే ఆటగాళ్లతో పాటు కామెంటేటర్లు కూడా అలాంటి ప్రొడక్ట్స్‌ను ప్రమోట్ చేయకుండా అడ్డుకోవాలని ఆరోగ్య మంత్రిత్వ శాఖ కోరింది. క్రికెటర్లు యూత్‌కు రోల్ మోడల్స్ అని తెలిపింది. దేశంలో అతిపెద్ద క్రీడా సంబురమైన ఐపీఎల్ మీద సామాజిక బాధ్యత ఉందని ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని.. పొగాకు, ఆల్కహాల్ ఉత్పత్తుల యాడ్స్ మీద బ్యాన్ విధించాలని రిక్వెస్ట్ చేసింది. కాగా, మార్చి 22 నుంచి ఐపీఎల్ కొత్త సీజన్ షురూ కానుంది. భారీ ఆదాయం సమకూర్చే పైతరహా యాడ్స్‌ను వద్దనుకుంటే బోర్డుకు నష్టం వాటిల్లే చాన్స్ ఉంది. ఈ నేపథ్యంలో కేంద్ర లేఖపై క్యాష్ రిచ్ లీగ్ నిర్వాహకులు ఎలా స్పందిస్తారో చూడాలి.

# చతికిల పడిన ఐపీఓ మార్కెట్





న్యూఢిల్లీ: సెకండరీ మార్కెట్లో కనిపిస్తున్న దిద్దుబాటు (కరెక్షన్) ప్రభావం ప్రైమరీ మార్కెట్‌పైనా కనిపిస్తోంది. గత మూడు వారాలుగా ఒక్క ప్రధాన కంపెనీ షేరు కూడా స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్టింగ్ కాలేదు. గత ఏడాది డిసెంబరులో 16 కంపెనీలు నిధుల సమీకరణ కోసం ఐపీఓలు జారీ చేశాయి. ఈ ఏడాది జనవరి నాటికి వీటి సంఖ్య ఐదుకు, ఫిబ్రవరికి నాలుగుకు పడిపోయాయి. ఇన్వెస్టర్లు ఆదరిస్తారో.. లేదోననే భయంతో అడ్వాన్స్‌డ్ సిస్టెక్, ఎస్ఎఫసీ ఎన్విరాన్‌మెంటల్ టెక్నాలజీస్, వినీ కార్పొరేషన్ అనే మూడు కంపెనీలు ఏకంగా తమ ఐపీఓలనే పక్కన పెట్టాయి.
గత ఏడాది 91 కంపెనీలు ఐపీఓల ద్వారా దాదాపు రూ.1.6 లక్షల కోట్లు సమీకరించాయి. అయితే ఈ ఏడాది ప్రారంభం నుంచి 'బేర్' పట్టుతో మార్కెట్ ట్రెండ్ మారింది. గత రెండు నెలల్లో లిస్టయిన ఐపీఓలూ మదుపరులకు పెద్దగా లాభాలు పంచలేక పోయాయి. అయినా మార్కెట్ కోలుకుంటే రూ.67,000 కోట్ల సమీకరణ కోసం ఐపీఓలు జారీ చేసేందుకు ఇప్పటికే 45 కంపెనీలు సెబీ ఆమోదం పొందాయి. ఇంకో రూ.1.15 లక్షల కోట్ల సమీకరణ కోసం మరో 69 కంపెనీలు సెబీ ఆమోదం కోసం ఎదురు చూస్తున్నాయి. ఇందులో 45 కంపెనీలు గత రెండు నెలల్లోనే దరఖాస్తు చేయడం విశేషం. మార్కెట్ కోలుకున్నా ఐపీఓల వాల్యుయేషన్లు సముచితంగా ఉంటే తప్ప మదుపరులు ఆదరించక పోవచ్చని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.మరో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన సంస్థ ఏథర్ ఎనర్జీ ఐపీఓకు సిద్ధమవుతోంది. వచ్చే నెల (ఏప్రిల్)లో ఐపీఓకు వచ్చే అవకాశం ఉందని మర్చంట్ బ్యాంకింగ్ వర్గాల సమాచారం. ఈ ఐపీఓకు నాందిగా 1.73 కోట్ల కంపల్సరీ కన్వర్టబుల్ ప్రిఫరెన్స్ షేర్లను ఒక్కోటి రూపాయి ముఖ విలువ ఉన్న 24.04 కోట్ల ఈక్విటీ షేర్లుగా మార్చేందుకు ఏథర్ ఎనర్జీ బోర్డు ఈ నెల 8న ఆమోదం తెలిపింది. ఈ ఐపీఓ కూడా రూ.5,000 కోట్లకుపైగానే ఉంటుందని సమాచారం.టాటా గ్రూప్ నుంచి మరో బాహుబలి ఐపీఓ మార్కెట్‌కు రాబోతోంది. టాటా మోటార్స్ ఫైనాన్స్ కంపెనీని తనలో విలీనం చేసుకునేందుకు ఎన్‌సీఎల్‌టీ ఆమోదం లభించిన వెంటనే ఐపీఓకు వచ్చేందుకు టాటా క్యాపిటల్ సిద్ధమవుతోంది. ఎన్‌సీఎల్‌టీ ఈ నెలాఖరులోగా ఇందుకు అనుమతిస్తుందని భావిస్తున్నారు. ఈ ఐపీఓ రూ.17,000 కోట్ల వరకు ఉంటుందని మార్కెట్ వర్గాల అంచనా.

# హైదరాబాద్ నుండి మదీనాకు ఇండిగో కొత్త విమాన సేవలు ప్రారంభం

%జిఎంఆర్ హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం (జిహెచ్ఐఎఎల్) శుక్రవారం ఇండిగో ఎయిర్‌లైన్స్‌తో కలిసి హైదరాబాద్ నుంచి మదీనాకు కొత్త విమాన సేవలను ప్రారంభించింది. తొలి విమానం జిహెచ్ఐఎఎల్ సీనియర్ అధికారుల సమక్షంలో బయలుదేరింది. ఈ సేవలు ప్రతి వారం మూడు రోజులు- సోమవారం, గురువారం, శనివారం అందుబాటులో ఉంటాయి. ప్రయాణ సమయం 5 గంటలు 47 నిమిషాలు ఉంటుంది. ఈ కొత్త సేవతో అంతర్జాతీయ కనెక్టివిటీ మరింత మెరుగవుతుంది. ఈ సందర్భంగా జిహెచ్ఐఎఎల్ సిఇఒ ప్రదీప్ పనికర్ మాట్లాడుతూ, మదీనాకు ఇండిగో తొలి విమానాన్ని స్వాగతించడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు.






# కిజిలెల్మా... సరికొత్త మానవ రహిత విమానాన్ని అభివృద్ధి చేసిన టర్కీ

టర్కీ మొదటి మానవరహిత యుద్ధ విమానం కెజిలెల్మాను అభివృద్ధి చేసింది. బైరెక్టర్ డ్రోన్లను తయారు చేసిన బైకర్ కంపెనీ మొట్టమొదటి మానవరహిత యుద్ధ విమానం కిజిలెల్మాతో సిద్ధమైంది. పూర్తిగా స్వదేశీ టెక్నాలజీతో దీనిని టర్కీ రూపొందించింది. పరీక్షలో భాగంగా ఏరోడైనమిక్ సిస్టమ్ ఐడెంటిఫికేషన్ టెస్ట్‌ను విజయవంతంగా పూర్తి చేసుకుంది. పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లతో సంబంధాలు బలపర్చుకున్న టర్కీ ఈ దేశాలకు తన డ్రోన్‌లు అందించింది. టర్కీ నుంచి కొనుగోలు చేసిన బైరెక్టర్ డ్రోన్‌లను భారత సరిహద్దులో బంగ్లాదేశ్ మోహరించింది. ఈ పరిణామం భారత్‌కి వ్యూహాత్మక ఇబ్బందులను కలిగిస్తోంది. టర్కీకి భారత వ్యతిరేక దేశాలతో మంచి సంబంధాలు ఉండటంతో భారత్ కూడా తన డ్రోన్ విమానాలను సిద్ధం చేసుకుంటుంది.బైకర్ 2023లో తన ఎగుమతుల ద్వారా రూ.1.8 బిలియన్ డాలర్లను సాధించింది. ప్రపంచంలోనే అతి పెద్ద యూఏవీ ఎగుమతిదారుగా ఉంది. ఈ సంస్థ ఆదాయంలో దాదాపు 90 శాతం ఎగుమతుల ద్వారానే వచ్చాయి. బైరెక్టర్ టీబీ 2 యూసీఏవీ డ్రోన్ల కోసం 34 దేశాలతో, బైరెక్టర్ అక్సిన్సి ఉకాన్ డ్రోన్ల కోసం 11 దేశాలు బైకర్ తో ఒప్పందాలు చేసుకున్నాయి.

# పుత్తడి ధరలకు రెక్కలు



పసిడి పరుగులు ఇప్పట్లో ఆగే సూచనలు కనిపించడం లేదు. రోజురోజుకు బంగారం ధర పెరుగుతోంది. పెళ్లిళ్ల సీజన్ కావడంతో పుత్తడి ధరలకు రెక్కలు వచ్చాయి. వరుసగా రెండవ రోజు కూడా పెరిగిన ధరలతో బంగారం సామాన్యులకు షాక్ ఇస్తోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలు హైదరాబాద్, విజయవాడలో శుక్రవారం ధరలతో పోలిస్తే 22 క్యారెట్ల పసిడి ధర రూ. 200 మేర పెరిగి రూ. 84007 స్థాయికి చేరింది. అటు 24 క్యారెట్ల బంగారం ధర రూ. 330 మేర పెరిగింది. దీనితో ప్రస్తుతం పది గ్రాముల ధర రూ. 87770గా పలుకుతోంది. అయితే, పసిడి షాక్ ఇచ్చిన వేళ వెండి ధరలు కాస్త తగ్గి కిలో రూ. 107000గా ఉంది.

# కీర్తి సురేష్‌ను భయపెట్టిన పాత్ర ..!



కేరళలో పుట్టినప్పటికీ తమిళ్‌లో ఎక్కువ సినిమాలు చేసి తమిళ ముద్దుగుమ్మ అనిపించుకున్న కీర్తి సురేష్ ఇటీవలే పెళ్లి చేసుకుని కొత్త జీవితాన్ని మొదలు పెట్టింది. సుదీర్ఘ కాలంగా ప్రేమించిన వ్యక్తిని పెళ్లి చేసుకోవడంతో కీర్తి సురేష్ చాలా ఆనందంగా ఉంది. కోలీవుడ్‌లో వరుస సినిమాలతో స్టార్ హీరోయిన్‌గా దూసుకు పోతుంది. మరో వైపు బాలీవుడ్‌లోనూ హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. ప్రస్తుతం వెబ్ సిరీస్‌ను సైతం అక్కడ చేస్తుంది. టాలీవుడ్‌లోనూ ఈ అమ్మడికి మంచి క్రేజ్, డిమాండ్ ఉంది. ఇంతగా బిజీగా ఉన్న సమయంలో కీర్తి సురేష్ పెళ్లి చేసుకోవడంను చాలా మంది వ్యతిరేకిస్తున్నారు. మరో ఐదేళ్లు ఆగిన తర్వాత పెళ్లి చేసుకుని ఉంటే కెరీర్‌లో చాలా సాధించి ఉండేవారు అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.తాజాగా కీర్తి సురేష్ ఒక ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ముఖ్యంగా తన కెరీర్‌లో అత్యంత కఠినమైన సమయం ఏంటని, తన కెరీర్ మొత్తం మీద షూటింగ్ చేస్తున్న సమయంలో ఛాలెంజింగ్‌గా అనిపించిన సినిమా ఏంటి అనే విషయాలపై కీర్తి సురేష్ స్పందించింది. తెలుగులో నటించిన మహానటి సినిమా సమయంలో కీర్తి సురేష్ తీవ్రమైన ఒత్తిడికి గురి అయిందట. మహానటి సావిత్రి పాత్రను తాను పోషించగలనా అనే అనుమానం వ్యక్తం చేసిందట. ఎంతో మంది చేయలేం అంటూ తిరస్కరించిన తర్వాత కీర్తి సురేష్ ఛాలెంజ్‌గా తీసుకుని సావిత్రి పాత్రలో నటించింది. సినిమాలో అద్భుతంగా నటించి ఏకంగా జాతీయ అవార్డును సైతం సొంతం చేసుకుంది. మహానటి సినిమాలోని కీర్తి సురేష్ నటనకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. అంతే కాకుండా ఆ సినిమా కారణంగా పాన్ ఇండియా రేంజ్‌లో కీర్తి సురేష్ కి మంచి డిమాండ్ పెరిగింది. ఇండస్ట్రీలో కీర్తి సురేష్ అంటే ఓ బ్రాండ్ అనే స్థాయిలో మహానటి సినిమా ఆమెకు పేరు తెచ్చి పెట్టింది. ఆ సినిమా కారణంగా చాలా లేడీ ఓరియంటెడ్ సినిమా ఆఫర్లు కీర్తి సురేష్ వద్దకు వచ్చాయి. అందులో కొన్నింటికి ఓకే చెప్పిన కీర్తి సురేష్ ఆ సినిమాల్లోనూ తన నటనతో మెప్పించింది. కీర్తి సురేష్ టాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోల సినిమాల్లో ఆఫర్ల కోసం వెయిట్ చేస్తుంది. మరో వైపు కోలీవుడ్‌లో మాత్రం క్రమం తప్పకుండా సినిమాలు చేసేందుకు గాను ఆఫర్లు వస్తూనే ఉన్నాయి.

# కన్నప్ప' నుంచి... 'సగమై.. చెరిసగమై' అంటూ సాగే ప్రేమ పాట విడుదల




డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'పై పాజిటివ్ బజ్ ఏర్పడిన సంగతి తెలిసిందే. శివా శివా శంకర పాట, రీసెంట్‌గా రిలీజ్ చేసిన రెండో టీజర్‌తో సినిమా మీద అంచనాలు మరింతగా పెరిగాయి. ఈ మూవీని ఏప్రిల్ 25న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ చేయబోతున్నారు. ఈ క్రమంలో మరింతగా ప్రమోషనల్ కార్యక్రమాలను పెంచేశారు. ఈ సందర్భంగా ఓ బ్యూటీఫుల్ లవ్ మెలోడీ సాంగ్‌ను సోమవారం నాడు రిలీజ్ చేశారు.విష్ణు మంచు, ప్రీతి ముకుందన్ కనిపించే 'సగమై.. చెరిసగమై' అంటూ సాగే ఈ పాటను తాజాగా విడుదల చేశారు. ఈ పాటను రేవంత్, సాహితి చాగంటి ఆలపించారు. స్టీఫెన్ దేవస్సీ బాణీ హృదయాన్ని హత్తుకునేలా ఉంది. శ్రీమణి సాహిత్యం అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ఈ సాంగ్ చిత్రీకరించిన తీరు, ఇక ప్రభు దేవా, బృందా కొరియోగ్రఫీ చేసిన విధానం, విష్ణు మంచు-ప్రీతి ముకుందన్‌ను చూపించిన తీరు, వారిద్దరి మధ్య కెమిస్ట్రీ అద్భుతంగా ఉంది.శివ భక్తుడైన కన్నప్ప పురాణ కథను వెండితెరపై ఆవిష్కరించబోతోన్నారు. విష్ణు మంచు కన్నప్పగా, అక్షయ్ కుమార్ శివుడిగా, ప్రభాస్ రుద్రుడిగా, కాజల్ పార్వతీ మాతగా ఈ చిత్రంలో కనిపించనున్నారు. మోహన్ బాబు, మోహన్‌లాల్, బ్రహ్మానందం వంటి అద్భుతమైన తారాగణంతో తెరకెక్కిన కన్నప్ప చిత్రం ఏప్రిల్ 25న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

# శ్రీలీలకు చిరు సత్కారం



మెగాస్టార్ చిరంజీవి ఉమెన్స్ డే సందర్భంగా తన చెల్లెళ్లు మాధవి రావు, విజయ దుర్గ, తల్లి అంజనీదేవి, భార్య సురేఖతో కలిసి ఉన్న ఫోటోలను పోస్ట్ చేస్తూ తనతో పని చేసిన హీరోయిన్లతో పాటూ ప్రతీ ఒక్కరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలను తెలిపిన విషయం తెలిసిందే. అయితే అదే రోజు టాలీవుడ్ హ్యాపెనింగ్ హీరోయిన్ శ్రీలీల కూడా చిరంజీవిని కలిసి మహిళా దినోత్సవాన్ని జరుపుకున్న ఫోటోలను సోషల్ మీడియా ద్వారా షేర్ చేసి అందరికీ షాకిచ్చింది. ప్రస్తుతం విశ్వంభర షూటింగ్ అన్నపూర్ణ స్టూడియోస్ లో వేసిన స్పెషల్ సెట్స్ లో జరుగుతుంది. అదే స్టూడియోలో మరో షూటింగ్ లో ఉన్న శ్రీలీల, చిరంజీవి అక్కడే ఉన్నారన్న విషయాన్ని తెలుసుకుని ఆయన్ను కలవడానికి విశ్వంభర సెట్స్ కు వెళ్లింది. ఆ రోజు ఉమెన్స్ డే కావడంతో చిరంజీవి అక్కడే శ్రీలీలను శాలువా కప్పి సన్మానించి దుర్గాదేవి ప్రతిరూపమున్న శంఖాన్ని బహుమతిగా ఇచ్చారు. ఈ విషయాన్ని స్వయంగా శ్రీలీలనే సోషల్ మీడియా ద్వారా షేర్ చేసింది. ఓజీ శంకర్ దాదా ఎంబీబీఎస్ అంటూ మెగాస్టార్ తో దిగిన ఫోటోలను షేర్ చేసింది శ్రీలీల. మెగాస్టార్ ఆమెకు ఇచ్చిన ఆతిథ్యానికి ఎంతో సంబరపడిపోయిన శ్రీలీల, సెట్స్ లో తాను తిన్న రుచికరమైన ఉప్మా మరియు దోసెల గురించి కూడా ప్రస్తావించింది. ఉమెన్స్ డో రోజున చిరంజీవి గారు తనకు ఇచ్చిన బహుమతి చాలా ప్రత్యేకమని శ్రీలీల ఆ ఫోటోలను షేర్ చేస్తూ చెప్పుకొచ్చింది. ఇక శ్రీలీల నటించిన రాబిన్‌హుడ్ సినిమా రిలీజ్ కు రెడీ గా ఉంది. నితిన్ హీరోగా వెంకీ కుడుముల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా మార్చి 28న రిలీజ్ కానుండగా, ఈ సినిమా ప్రమోషన్స్ డిఫరెంట్ గా జరుగుతూ ప్రతీ ఒక్కరినీ ఎట్రాక్ట్ చేస్తున్నాయి. దీంతో పాటూ బాలీవుడ్ లో కార్తీక్ ఆర్యన్ తో చేస్తున్న ఆషికి3 కోసం కూడా శ్రీలీల రెడీ అవుతుంది. మొత్తానికి శ్రీలీల పలు ఇండస్ట్రీల్లో తన సత్తా చాటుతూ రోజురోజుకీ మరింత బిజీగా మారిపోతుంది.


# అందాల తారకు లక్కీ ఆఫర్



'హరిహర వీరమల్లు సినిమాలో పంచమి అనే పాత్రలో నటిస్తోంది నిధి అగర్వాల్. ఆమె పాత్రలో గ్లామర్‌తో పాటు యాక్షన్ కూడా బాగానే ఉంటుందట. ఇప్పుడు నిధి అగర్వాల్‌కి మరో క్రేజీ ఛాన్స్ దొరికిందట. తమిళ హీరో సూర్య తెలుగులో ఎప్పుడు మంచి సినిమా చేస్తారా? అని తెలుగు ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మొత్తానికి ఆ సమయం ఇప్పుడు వచ్చేసింది. ఈ క్రమంలో దర్శకుడు వెంకీ అట్లూరికి సూర్య ఓకే చెప్పారు. ఏ గెటప్‌లు, సందేశాలు ఏమీ లేకుండా చక్కటి లవ్ స్టోరీని వెంకీ, సూర్యకి చెప్పారు. ఈ సినిమా జూన్ నుంచి ప్రారంభం కాబోతుంది. అయితే ఈ సినిమాలో ఇద్దరు హీరోయిన్స్‌కి స్కోప్ ఉందట. రెండో హీరోయిన్‌గా నిధి అగర్వాల్‌ను తీసుకోవాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. సితార నాగవంశీ ఈ సినిమాకి నిర్మాత. అన్నట్టు ఈ సినిమాకు మెయిన్ హీరోయిన్‌గా భాగ్యశ్రీ భోర్సేను తీసుకునే ప్లాన్‌లో ఉన్నారు. హరిహర వీరమల్లు సినిమాలో నిధి అగర్వాల్ పాత్ర విషయానికి వస్తే.. ఆమె పాత్ర చాలా బలంగా ఉంటుందని, సినిమాలో ఆమెకి ఓ బ్యాక్ స్టోరీ కూడా ఉంటుందని తెలుస్తోంది.

# 'రామాయణ్' కీలక సన్నివేశాల చిత్రీకరణ

బాలివుడ స్టార హిరొ రణబర కపూర రాముడిగా, హీరోయిన్ సాయి పల్లవి సీతగా బాలీవుడ్ దర్శకుడు నితేష్ తివారీ రామాయణ్ చిత్రాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. రావణుడిగా కన్నడ స్టార్ హీరో యష్ నటిస్తున్నారు. కాగా ఈ సినిమా తాజాగా ముంబైలో ఓ కీలక షెడ్యూల్ పూర్తి చేసుకున్నట్లు తెలిసింది. దీనిలో భాగంగా యష్ రణబీర్ కపూర్‌లపై కొన్ని కీలక సన్నివేశాలను షూట్ చేశారు. ఇక, తదుపరి షెడ్యూల్ వచ్చే వారం నుంచి ముంబైలోనే ప్రారంభించనున్నారు. ఆ షెడ్యూల్‌లో యష్‌తో పాటు ప్రధాన తారాగణంపై యుద్ధ నేపథ్య సన్నివేశాలు చిత్రీకరించనున్నారు.దర్శకుడు నితేష్ తివారీ రామాయణం రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నారు. మొదటి భాగాన్ని 2026 దీపావళికి గ్రాండ్‌గా విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. అలాగే రెండవ భాగం 2027 దీపావళి సందర్భంగా థియేటర్లలో విడుదల అవుతుందని తెలిసింది. ఈ సినిమాలో సన్నీ డియోల్, రకుల్, లారా దత్తా వంటి ప్రముఖ నటీనటులు కూడా నటిస్తున్నారు. ఈ సినిమాపై పాన్ ఇండియా వైడ్‌గా భారీ అంచనాలు ఉన్నాయి. ఎలాగూ పవిత్ర ఇతిహాసం రామాయణం ఆధారంగా రాబోతుంది కాబట్టి, అన్ని వర్గాల్లోనూ ఆసక్తి ఉంది.



# అఖిల్ స్ట్రాంగ్ లైనప్..



అఖిల్ అక్కినేని కెరీర్ గత కొన్ని సంవత్సరాలుగా చాలా అప్‌డౌన్స్ చూస్తున్నాడు. అక్కినేని వారసుడిగా భారీ అంచనాలతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చినా, వరుస పరాజయాలు అతని మార్కెట్‌ను బాగా దెబ్బతీశాయి. ముఖ్యంగా ఏజెంట్ భారీ అంచనాల మధ్య విడుదలై, ఊహించని స్థాయిలో డిజాస్టర్ అవ్వడం అతనికి బిగ్ షాక్ లాంటిది. ఆ సినిమా తర్వాత అఖిల్ మళ్లీ పబ్లిక్ అప్పియరెన్స్‌లకు దూరంగా ఉంటూ, కొత్త సినిమాల ఎంపిక విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాడనే టాక్ ఉంది. క్రియేషన్స్ బ్యానర్‌లో ఒక సినిమా, అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌లో మరో సినిమా లైనప్‌లో ఉన్నాయి. అయితే వీటిలో ఏ సినిమా ముందు సెట్స్‌పైకి వెళ్తుందో ఇంకా స్పష్టత రాలేదు. అన్నపూర్ణ స్టూడియోస్‌లోని ప్రాజెక్ట్ వచ్చే ఏడాది జనవరిలో మొదలవ్వొచ్చని సమాచారం. కానీ ఇంకా ప్రీ-ప్రొడక్షన్ పనులు సరిగా స్టార్ట్ కాలేదు. %ఖఎ% క్రియేషన్స్ ప్రాజెక్ట్ కూడా పూర్తిగా లాక్ కాలేదు. ఇదిలా ఉండగా, ఇప్పుడు కొత్తగా అఖిల్‌కు మరో ఆసక్తికరమైన ఆఫర్ వచ్చింది. స్టార్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ స్వయంగా నాగార్జున, అఖిల్‌ను కలిసి ఒక కథ వినిపించినట్లు టాలీవుడ్ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. పూరీ ఇటీవల లైగర్, డబుల్ ఇస్మార్ట్ సినిమాలతో తీవ్రంగా నిరాశపరిచాడు. కానీ ఇప్పుడిప్పుడే తన రైటింగ్ స్టైల్‌లో మార్పులు చేసుకుంటూ మళ్లీ ట్రాక్‌లోకి రావడానికి ప్రయత్నిస్తున్నాడు. ఆయన కథ వినిపించడమే కాకుండా, ఇది అఖిల్‌కు సరైన మాస్ మేకోవర్ ఇస్తుందనే కాన్సెప్ట్‌తో ముందుకొచ్చాడట. ఈ మూడు సినిమాలే కాకుండా, మురళీ కిషోర్ అబ్బూరుతో చేయబోయే ప్రాజెక్ట్ గురించి కూడా బజ్ ఉంది. చిత్తూరు బ్యాక్‌డ్రాప్‌లో పీరియాడికల్ యాక్షన్ లవ్ డ్రామాగా రూపొందే ఈ సినిమాపై కూడా నాగార్జున ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నట్లు టాక్. అలాగే ఈ సినిమాను %ఖఎ% క్రియేషన్స్‌తో కలిసి నిర్మించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఫలితంగా అఖిల్ కోసం మూడు కాకుండా నాలుగు ఆఫర్లు లైనప్‌లో ఉన్నట్లుగా తెలుస్తోంది. ఈ స్థితిలో అఖిల్ ఏ ప్రాజెక్ట్‌ను ఫస్ట్ లాక్ చేయబోతాడనేది ఇప్పుడిప్పుడే హాట్ టాపిక్‌గా మారింది. పూరీ జగన్నాథ్ ప్రాజెక్ట్ మాస్ ఆడియన్స్‌ను టార్గెట్ చేయడం ఖాయం. క్రియేషన్స్ సినిమా ప్రొడక్షన్ పరంగా స్ట్రాంగ్‌గా ఉంటుందనేది మరో ప్లస్. అన్నపూర్ణ బ్యానర్‌లో మూవీ అయితే అఖిల్ కెరీర్ కు మరో బూస్ట్ లాంటిది. ఏది తీసుకున్నా, ఈసారి అఖిల్ ఓ హిట్ కొట్టి స్టాండర్డ్ పెంచుకోవాల్సిన అవసరం ఉంది. మొత్తానికి, మూడు కాదు.. నాలుగు సినిమాలు లైనప్‌లో ఉన్నప్పటికీ, అఖిల్ ఏది మొదట సెట్స్‌పైకి తీసుకెళ్తాడనేది చూడాలి.